సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం 11, ఏప్రిల్ 2025 | 8 పేజీలు



# భూవివాదంలో ఇరు వర్గాల ఘర్షణ

- ఒకరిపై ఒకరు పరస్పర దాడులు
- ఘటన స్థలానికి చేరుకున్న సిఐ
- సిఐ గన్మెన్‌పై చేయి చేసుకున్న గ్రామస్తులు



2లో

- మాజీ మంత్రి, వనమా, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా
- ఈనెల 27వ వరంగల్‌లో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ



# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను పండుగలా నిర్వహించాలి

**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్ )-** బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను ఒక పండుగలా నిర్వహించాలని మాజీ మంత్రి, వనమా వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం కొత్తగూడెం పట్టణ పరిధిలోని తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, మండల పట్టణ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 27వ వరంగల్‌లో జరుగు బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. కొత్తగూడెం నియోజకవర్గ నుండి వేలాదిమంది తరలిరావాలని పిలుపునిచ్చారు. వరంగల్ బిఆర్ఎస్ పార్టీ సభకు 10 లక్షల మంది జనం తరలి రావడం ఖాయమన్నారు. కెసిఆర్ పేరును చెరిపేయడం ఎవరి తరం కాదని, కెసిఆర్ తెలంగాణ చరిత్రలో మరో బాపూజీ అని పేర్కొన్నారు.

2లో

- 14 కోట్లతో రోడ్డు అభివృద్ధి పనులకు కార్యాచరణ రూపొందించాం
- 56 మంది లబ్ధిదారులకు 18 లక్షల 68 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ





# ఇందిరమ్మ ప్రభుత్వం పేదల ప్రభుత్వం

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం, ఏప్రిల్ -10 :** ఇందిరమ్మ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వం అని, పేదలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చిత్తశుద్ధితో అమలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం మంత్రి తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేసారు. ఇస్లావత్ తండాలో 30 లక్షలతో, మేడిద పల్లిలో 20 లక్షలతో, తెట్టెలపాడులో 20 లక్షలతో, పిండిప్రోలులో 30 లక్షలతో, తిరుమలాయ పాలెంలో 30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డులను, 60.20 లక్షలతో నిర్మించిన సహకార సంఘం గోదాం, కార్యాలయ భవనాన్ని, పిండిప్రోలులో నాబార్డు వారి స్పెషల్ రీఫైనాన్స్ స్కీమ్ క్రింద 47.52 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం గోదాం, అగ్రి అవుట్ లెట్స్ ను మంత్రి ప్రారంభించారు.

2వ పేజీలో...

# అటవీ సంరక్షణలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవు

- భద్రాద్రి జిల్లా ఫారెస్ట్ అధికారి డీఎఫ్ఓ కృష్ణ గౌడ్
- పోడు పేరుతో కొత్తగా అడవిని నరికితే ప్రభుత్వ పథకాలు కట్
- అటవీ జంతువులను వేటాడిన పట్టుకున్న క్రిమినల్ కేసులు నమోదు
- పర్యావరణాన్ని అడవిని కాపాడుకుంటూ టూరిజంకు ఏర్పాట్లు



**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-** అటవీ సంరక్షణలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని భద్రాద్రి జిల్లా ఫారెస్ట్ అధికారి డీఎఫ్ఓ కృష్ణ గౌడ్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని చంద్రుగొండ రేంజ్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పోడు సాగుదారులకు పోడు పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని, రాష్ట్రంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 30 శాతం భూములకు పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. కానీ ఇంకా కొంతమంది చెట్లను నరుకుతూ పోడు వ్యవసాయం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని. ఇదే విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. అలా ఎవరైనా పోడు నరికితే వారికి వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పథకాలు పూర్తిగా తొలగించడం జరుగుతుందన్నారు.

2వ పేజీలో...

సూర్య www.suryaa.com

శుక్రవారం 11, ఏప్రిల్ 2025

# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను పండుగలా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి





కెసిఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రం నాడు పురోగమనంలో నడిస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో లో రాష్ట్రం తిరోగమనంలో నడుస్తుందని విమర్శించారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల కలను సహకారం చేసి సగర్వంగా తలెత్తుకొనేలా చేసిన జెండా గులాబీ జెండా అని తెలిపారు.తెలంగాణ పాలిట భూతంలా కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాలు, అన్యాయాలు, మోసాలు చేస్తూ పాలన విధానం చేస్తుందని ఆరోపించారు. ఆస్తులు అమ్మడం, అప్పులు తేవడమే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల వాగ్దానం వచ్చి అబద్ధమని, తెలంగాణ ప్రజలను మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మెడలు వంచడానికి ఈనెల 27న వరంగల్లో జరిగే బిఆర్ఎస్ పార్టీ సభకు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ కమిటీ చైర్మన్ దిండిగల రాజేందర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ , సీనియర్ నాయకులు కిలారి నాగేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఎంపీపీలో బాదావత్ శాంతి, బుక్య సోనా, సొసైటీ వైస్ చైర్మన్ కాంపల్లి కనకేష్, మాజీ కౌన్సిలర్లు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, మాజీ ఎంపీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య,మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా,టీబీజీకేస్ నాయకులు కాపు కృష్ణ , మండల పార్టీ అధ్యక్షులు పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరామ్ మూర్తి, పట్టణ అధ్యక్షులు రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శులు బొమ్మిడి శ్రీకాంత్, సత్యనారాయణ (సంపూ), మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచ్లు, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, మండల కమిటీ సభ్యులు, పట్టణ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ప్రభుత్వం పేదల ప్రభుత్వం

















మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. పాలేరు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో తాను నేడు మంత్రిగా ఉన్నానని, తాను కొత్తగూడెం వెళ్తాననే ప్రచారం అబద్ధమని స్పష్టం చేశారు. తిరుమలాయపాలెం మండలంలో 14 కోట్లతో గ్రామాలలో రోడ్లు మంజూరు చేశామని, గ్రామ పరిధిలో సిసి రోడ్ల విస్తరణకు చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామాలలో పెండింగ్ ఉన్న సిసి రోడ్లను పూర్తి చేయడంతో పాటు సుమారు 2 కోట్ల 74 లక్షలతో ఖమ్మం నుంచి వరంగల్ ఆర్ అండ్ బీ రోడ్డు తక్కెలపాడు వయా పిండిప్రోలు రోడ్డు కూడా మంజూరు అయిందని, త్వరలోనే ప్రారంభించి పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. తిరుమలాయపాలెం, పిండిప్రోలులో చెరో 300 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంలను, వీటికి అనుసంధానంగా ఉన్న షాపులను నేడు ప్రారంభించామని, దీని నిర్మాణానికి కృషి చేసిన అధ్యక్షులకు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వమని, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అందిస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇళ్లను విడతల వారీగా ప్రతి గ్రామంలో వేసవి కాలంలో ఇండ్లు నిర్మించుకునేలా మంజూరు పత్రాలు అందిస్తామని అన్నారు. మొదటి విడత లోనే రాష్ట్రంలో ప్రభుత్వం 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లను అందిస్తామని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పేదలకు కార్పొరేట్ ఆసుపత్రులలో 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని అన్నారు. అర్హత గల వారందరికీ గతం కంటే అధికంగా సీఎం రిలీఫ్ ఫండ్ రాజకీయాలకు అతీతంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. గత సెప్టెంబర్ నెలలో వచ్చిన వరదల కారణంగా తిరుమలాయపాలెం, కూసుమంచి, ఖమ్మం రూరల్, నేలకొండపల్లి మండలాలు తీవ్రంగా నష్ట పోయాయని అన్నారు. నష్టపోయిన ప్రజలకు ప్రభుత్వం తరపున, వ్యక్తిగతంగా పూర్తి స్థాయిలో సహాయ, సహకారాలు అందించామని అన్నారు. వరద భీభత్సం తో పూర్తిగా దెబ్బతిన్న రాకాసితండ ప్రజల కోరిక మేరకు ముఖ్యమంత్రితో చర్చించి నేడు 52 మంది పేద కుటుంబాలకు ఇంటి స్థలాలు అందిస్తున్నామని, వీరందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అవుతాయని అన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. 200 యూనిట్ల వరకు పేదలకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, రైతులకు 21 వేల కోట్ల రుణాల మాఫీ, గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన 8 వేల 200 కోట్ల రైతు బంధు నిధులు విడుదల చేశామని, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ కింద 56 మంది లబ్దిదారులకు 18 లక్షల 68 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, జిల్లా సహకార అధికారి గంగాధర్, ఆర్ అండ్ బి ఎస్ ఇ యుగంధర్, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ఏడిఏ సరిత, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, మండల ఎంపిడివో సిలార్ సాహెబ్, ఇంచార్జ్ తహసీల్దార్ సుధీర్, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టేకులపల్లిలో ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జైల్ సంస్థ రూ 5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.యువకులు ప్రజలు, తమ ఆరోగ్య సంరక్షణకు ఉపయోగించు కొని లబ్ది పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, ఇస్లావత్ రెడ్యానాయక్, బండ్ల రజిని, బండ్ల శ్రీను, ఈది గణేష్, బోడ సరిత, బోడ మంగీలాల్, అన్నారపు రవికుమార్, ఖానా, సీఐ తాటిపాముల సురేష్, ఎస్సై పోగుల సురేష్, జైల్ సంస్థ ప్రతినిధులు,పాల్గొన్నారు.



# అటవీ సంరక్షణలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవు

మొదటి పేజీ తరువాయి






రాష్ట్ర వ్యాప్తంగా పోడు పట్టాల పంపిణీ కార్యక్రమం పూర్తయిందన్నారు. ఇక మీదట పోడు పేరుతో ఎవరైనా చెట్లను నరికిన, అడవిని ధ్వంసం చేసిన అట్టివారిపై క్రిమినల్ కేసులతో పాటు వారి పేరుపై ఉన్న భూములను స్వాధీనం చేసుకొని ప్రభుత్వం అందించే రైతుబంధు, ఉచిత కరెంటు కలెక్షన్ తొలగించడం తోపాటు ప్రభుత్వ పథకాలను తొలగించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే అడవికి ఆనుకొని ఉన్న పోడు భూముల వద్ద కందకం పనులు (ట్రెంచ్) నిర్వహించడం జరుగుతుందన్నారు. ట్రెంచ్ నిర్వహించిన తర్వాత బ్యాంబో, టేక్ , సుగంధ ద్రవ్యాల చెట్లు, మారుతి జాతి చెట్లను పెంచడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు బీట్ ఆఫీసర్లు, సెక్షన్ ఆఫీసర్లు, వాచర్లు, అటవీ బౌండరీలో పర్యవేక్షిస్తూ అడవిని సంరక్షించాల్సిన బాధ్యత వారిపై కూడా ఉందన్నారు. ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యంగా వహిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. అవసరమైతే వారి పైన కూడా శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే వేసవికాలంలో చెరువులు, కుంటలు, వద్దకు అటవీ జంతువులు మంచినీటిని తాగేందుకు వస్తుంటాయని వాటిని కూడా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఎవరైనా అడవి జంతువుల కోసం కరెంటు ఉచ్చులు బిగిస్తే అట్టి వారిపై క్రిమినల్ కేసులతో పాటు ప్రభుత్వ పథకాలను తొలగించడం జరుగుతుందన్నారు. అడవిని మరింత అభివృద్ధి చేందుకు ఈ వేసవికాలంలో అడవిలో దొరికే మారుజాతి వృక్షాల నుంచి దొరికే సీడ్స్‌ని సిబ్బంది సేకరిస్తున్నారని వాటిని సేకరించిన అనంతరం నర్సరీలో మొక్కలు పెంపకం చేపట్టి తిరిగి అడవిలోనే మొక్కలను వేసే ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా బ్యాంబో వినియోగం విపరీతంగా పెరిగిందని. ప్రతి ఒక్కరు ఇంటి అవసరాలకు టూరిజం ప్లాట్ లకు బ్యాంబో ను ఎక్కువగా ఉపయోగిస్తున్నారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ప్రత్యేకంగా బ్యాంబోను పెంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే గోదావరి పరివాహక ప్రాంతం దండకారణ్యం కావడంతో పర్యాటకులకు ఇది అహ్లాదకరమైన ప్రాంతమన్నారు. దీనిని గ్రీన్ పార్కుల తయారుచేసి టూరిజం హబ్ గా మారుస్తామన్నారు. అలాగే గోదావరి కిన్నెరసాని లో పర్యాటకుల కోసం బోటింగ్, ట్రెక్కింగ్, రిసార్ట్, సౌకర్యాలు కల్పించేలా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే టూరిజం హబ్ వల్ల ఎంతోమంది గిరిజనులు గిరిజ నేతరులకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ఆ ప్రాంతానికి మంచి గుర్తింపు వస్తుం దన్నారు. కావున ఓవైపు అడవిని కాపాడుకుంటూ పర్యాటకులను ఆకర్షించే విధంగా ఏర్పాట్లు చేయబోతున్నట్టు తెలిపారు.అనంతరం రేంజ్ పరిధిలోని చంద్రుగొండ, అన్నప రెడ్డిపల్లి, మండలాల్లో అటవీ ప్లాంటేషన్, సీడ్ సేకరణ, బ్యాంబో కటింగ్ పనులను, ట్రెంచ్ పనులను, వాచ్ టవర్ ను పరిశీలించారు.ఈ సమావేశంలో ఎఫ్.డీ.ఓ కోటేశ్వరరావు, ఎఫ్.ఆర్.ఓ సిహెచ్ ఎల్లయ్య, బీట్, సెక్షన్, ఆఫీసర్లు, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

# భూవివాదంలో ఇరు వర్గాల ఘర్షణ

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–**

మండలపరిధిలోని రామచంద్రపురం గ్రామ శివారులో భూ వివాదంలో ఇరు వర్గాలకు గురువారం ఘర్షణ జరిగింది. ఈ విషయంపై స్థానిక ద్వారా సమాచారం తెలుసుకున్న అశ్వాపురం సిఐ గూడ అశోక్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. వివరాల్లోకి వెళితే అదే గ్రామానికి కనకమెళ్ళ కోటేశ్వరరావుకి 4 ఎకరాల17 కుంటలు పట్టాభూమి భూమి కలిగి ఉందని.

ఆ భూమిలో1 ఎకరం 20 వివాదంలో ఉన్నటువంటి భూమిని తమకున్న ఆధారాల ప్రకారం ఉన్నత న్యాయస్థానం ద్వారా ఆర్డర్ పొందడంతో అ భూమిని ఫినిషింగ్ ఏర్పడటానికి తన కుమారుడు కనకమెళ్ళ హరిప్రసాద్ మరి కొంతమంది తన అనుచరులతో ఆ ప్రాంతానికి చేరుకొని ఫినిషింగ్ ఏర్పాటు చేయడానికి జెసిబి ద్వారా పనులు ప్రారంభించారు.

## గ్రామకంఠభూమి అంటూ అడ్డుకున్న గ్రామస్తులు.

ఈ ప్రాంతంలో సుమారు 1970 సంవత్సరం నుండి ఈ భూమిని గ్రామ కంటానికి ఉపయోగించుకుంటూ ఉన్నామని అంటే భూమిని ఫెన్సింగ్ వేయకుండా గ్రామస్తులు అందరూ అడ్డుకొనడంతో ఘర్షణ వాతావరణం ఏర్పడింది. అక్కడే ఉన్న సిఐ ఇరు వర్గాలను సద్దుమణిగించారు. అయినప్పటికీని ఒకరిపై ఒకరు దాడికి దిగడంతో ఉద్రిక్తత వాతావరణం సంభవించడంతో సీఐ ఇరువర్గాలను ఆ ప్రాంతం నుండి బయటకి పంపించారు. అదే క్రమంలో బయటకు వెళుతుండగా కనకమెళ్ళ కోటేశ్వరరావు కారు అద్దాలను స్థానికులు ధ్వంసం చేశారు. అంతేకాకుండా, సిఐ గన్మెన్ రమేష్ ను, మరి కొంతమంది ఐ టి సి ఎంప్లాయిస్ పై గ్రామస్తులు చేయి చేసుకోవడంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. ఈ విషయంపై బాధితులు అశ్వాపురం పోలీస్ స్టేషన్లో ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేశారు.

సూర్య
www.suryaa.com

శుక్రవారం 11, ఏప్రిల్ 2025

# డ్రైనేజీలో పడిపోయిన వృద్ధుడు.. తీవ్ర గాయాలు





**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) –** మండల కేంద్రంలోని చెరువు కట్ట దారి నుండి అర్బన్ కాలనికి వెళ్లే దారిలో వర్షాకాలం వరద నీరు బయటకు వెళుటకు తీసిన లోతైన గోతిలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వృద్ధుడు అదుపుతప్పి పడటంతో వారికీ తీవ్ర గాయాలయ్యాయి. చెరువును అన్ని వైపులా ఆక్రమణదారులు ఆక్రమించుకోవడంతో చెరువు కట్ట పైనుండి కాలనీకి వెళ్లే వాహనదారులకు చెరువు కట్ట ఇరుకుగా ఉండటంతో ఎదుట నుండి వచ్చే వాహనాలను తప్పించబోయి పక్కనే ఉన్న డ్రైనేజీలలో పడి ప్రాణాలు మీదకు తెచ్చుకుంటున్నారు.గతంలో ఇటువంటి సంఘటనలు ఎన్నో జరిగినప్పటికీ సంబంధిత పంచాయతీ అధికారులు గానీ, గ్రామ పెద్దలు గాని పట్టించుకోకపోవడం శోచనీయం. ఈ క్రమంలోనే గ్రామపంచాయతీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో పంచాయతీలో జరగాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు కుంటిపడిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు మేలుకొని చెరువు కట్ట రహదారి సమస్యను పరిష్కరిస్తారని అర్బన్ కాలనీ ప్రజలు కోరుతున్నారు.

# ఆర్టీసీ బస్టాండ్‌ను ఆకస్మిక తనిఖి చేసిన ఎమ్మెల్యే కోరం





**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు ఆర్టీసీ బస్టాండ్‌ను శాసనసభ్యులు కోరం కనకయ్య గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్టాండ్ లోని ప్రయాణికులతో ముచ్చటించారు. బస్టాండ్ లోని ఆర్టీసీ ఉద్యోగులు కార్గో సెంటర్ ను పరిశీలించారు. రోజు ఇక్కడ నుండి వెళ్లే ప్రయాణికుల సంఖ్య కార్గో, పార్సిల్ ఎన్ని తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్ సిబ్బందితో మాట్లాడారు. బస్టాండ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని కంట్రోలర్‌ను సూచించారు. అనంతరం బస్ స్టేషన్ లో ఉన్న షాపులను పరిశీలించారు. షాపులలో న్యాయమైన ఆహార వస్తువులు ఉండాలని, కాలం చెల్లిన ఆహార వస్తువులు ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.స్టాల్స్‌లో అదనపురేట్లకు వస్తువులు అమ్మ రాదని ఒకవేళ అలాంటి ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్రింకింగ్ వాటర్‌ను పరిశీలించారు. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ సిబ్బందిని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, మండల రాము, మడుగు సాంబమూర్తి, మాజీ ఎంపిటిసి పూణెం సురేందర్, డి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ నయవంచక పాలనకు చరమగీతం పాడాలి

### మాస్ లైన్ నాయకులు అమర్లపూడి రాము





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** వంట గ్యాస్ చమురు ధరలను పెంచి పేద ప్రజల ఉసురు పోసుకుంటున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నయవంచక పాలనకు చరమగీతం పాడాలని మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి కార్యవర్గ సభ్యులు అమర్లపూడి రాము అన్నారు. గురువారం మండల పరిధిలోని లింగాలపల్లి,జమేదార్ బంజర్, గండుగులపల్లి, గురవాయిగూడెం, పార్కుల గండి, గ్రామాలలో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ ను దహనం చేశారు. అనంతరం సామర్లపూడి రాము మాట్లాడుతూ దేశంలో సంపన్నులకు కార్పొరేటర్లకు కొమ్ముకాస్తూ పేదలకు ఉపయోగపడే నిత్యవసర వస్తువులపై ధరల పై పేద ప్రజల నడ్డి వీరుస్తుండటం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. ఈ క్రమంలోనే దేశంలో తుగ్లక్ పరిపాలన కొనసాగిస్తున్న నరేంద్ర మోడీ పాలనలో రోజు రోజుకి ఆకలి, దరిద్రం, నిరుద్యోగం, పేదరికం పెరిగి సామాన్య మానవుల జీవితాలతో ఆడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పెంచిన అధిక ధరలను నియంత్రించి ప్రజలకు ఆసరాగా నిలవాలని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాకా రమేష్, రాముడు, చాప ముత్యాలరావు, గిరి, సున్నం జగన్, సోయం సీతారాములు, తాటి ముత్యాలరావు, కేసరి చిన్న, వెంకటేష్, కాక మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# వంట గ్యాస్ పెంపుదలపై బిజెపి ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ శ్రేణులు




**ఇల్లందుటౌన్, సూర్య(మేజర్‌న్యూస్)–** కేంద్రం ప్రభుత్వం పెంచిన చమురు ధరలు,వంట గ్యాస్ ధరలకు నిరసనగా సిపిఐ మాస్ లైన్ గురువారం పట్టణంలోని భగత్ సింగ్ సెంటర్లో నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఇల్లందు పట్టణ కార్యదర్శి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పిఓడబ్ల్యు రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా సహాయ కార్యదర్శి నాయిని రాజు మాట్లాడుతూపేదలపై పన్నులు విధిస్తూ సంపన్నులకు రాయితీలు ఇస్తూ నరేంద్రమోడీ నయవంచన పాలన చేస్తున్నారని వారు తీవ్ర విమర్శ చేశారు.ధరలు, నిరుద్యోగం,ఆకలి, పేదరికం, ద్రవ్యోల్బణం లాంటి సమస్యలను పట్టించుకోకుండా, పరిష్కరించకుండ "మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు" ప్రజలపై మరింత భారం వేయడం శోచనీయం అన్నారు.కేంద్రం పేదల పొట్టకొట్టడం తప్ప పేదలను ఆదుకున్నది లేదన్నారు. కోటీశ్వరులకు మేలు చేసేందుకే చమురు, వంట గ్యాస్‌లను పెంచి తమ నైజం చాటుకున్నార న్నారు. ఇప్పటికైనా ప్రధాని మోడీ పెంచిన ధరలను తగ్గించాలని వారు డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో పీ.వో. డబ్ల్యూ కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు ఎదలపల్లి సావిత్రి, జిల్లానాయకురాలు కోమరారం ముత్తక్కా, పార్టీ జిల్లా నాయకులు బుర్ర వెంకన్న, ఇల్లందు మండల సహాయ కార్యదర్శి అజ్మీర బిచ్చ, టియుసిఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, పి వై ఎల్ నాయకులు కోటేష్, పార్టీ ఇల్లందు డివిజన్ నాయకులు జరుపుల సుందర్, హమాలీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు గట్టు ఎలేందర్, బోళ్ళ సీతారాములు, రంజాన్, గుర్రం యాదగిరి, బొల్లి రవి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# దేవులపల్లి యాకయ్య నగర్ గుడిసవాసులకు మౌలిక వసతులు కల్పించాలి






### ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన

### ఆర్డిఓ హామీతో దీక్షను ముగించిన గుడిసె వాసులు

**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్‌న్యూస్) –** ఇంటి నంబర్లూ, త్రాగునీరు, కరెంటు మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట దేవులపల్లి యాకయ్య నగర్ గుడిసవాసుల నిరసన దీక్షా శిబిరాన్ని గురువారం సీపీఎం జిల్లా నాయకులు అబ్దుల్ నబీ, మండల పార్టీ కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్‌లు ప్రారంభించి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా మన్యం మోహన్ రావు అధ్యక్షతన జరిగిన సభలో వారు పాల్గొని మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా సిఎస్పీ బస్తీ గ్రామ పంచాయతీ రాజీవ్ నగర్ శివారు ప్రాంతంలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న ఇళ్లు లేని పేదలకు ఇంటి నంబర్లు,త్రాగునీరు మౌళిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ కు వచ్చిన కొత్తగూడెం ఆర్‌డీఓ మధుకు సిపీఎం పార్టీ ఆధ్వర్యంలో గుడిసె వాసులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓ స్పందిస్తూ తక్షణం గుడిసె వాసుల సమస్య పరిష్కరించాలని తహసీల్దార్ కోట రవి కుమార్ ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ, వజ్జ సురేష్,లు పాల్గొని మాట్లాడుతూ గుడిసె వాసుల సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమిస్తామని అన్నారు. ఆర్డిఓ హామీ మేరకు గుడిసె వాసులు తమ నిరసన దీక్ష శిబిరాన్ని ముగించారు. ఈ కార్యక్రమం లో నాయకురాళ్లు సంతోష, కమల, వీరభద్రం, వెంకన్న, హుస్సేన్, వీరస్వామి, సుజాత, కోటమ్మ, నీలారాణి, హబీబున్నిసా, సరిత, మంగ, జ్యోతి, లక్ష్మీ, భవాని అమ్మి, కౌసల్య, మల్లయ్య పాల్గొన్నారు.

# పెంచిన వంట గ్యాస్, చమురు ధరలను తగ్గించాలి

### సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా నాయకులు కిషోర్



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)–** వంట గ్యాస్ ,చమురు ధరలను పెంచి దేశ ప్రజలను ప్రధాని మోడీ వంచించారని, పేదలపై పన్నులు పెంచుతు సంపన్నులకు రాయితీలు ఇస్తు నరేంద్ర మోడీ నయా వంచన పాలనచేస్తున్నాడనిహోసిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాహోనాయకులు కల్లూరి కిషోర్ తీవ్రంగా విమర్శంచారు. గురువారం కేంద్రం ప్రభుత్వం పెంచిన చమురు ధరలు,వంట గ్యాస్ ధరలకు నిరసనగా రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్‌హోరాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పాల్వంచలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగాహోకిషోర్‌హోమాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళుగా సంపన్నులైనా కార్పొరేట్ల కుమ్ముగాస్తు దేశ ప్రజలు ముఖ్యంగా పేదలపైహోధరలు, పన్నులు పెంచిహోవాళ్ల వెన్ను వీరుస్తున్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా చమురు, కుడాయి రేట్లు తగ్గిన ఇక్కడ పెట్టుబడిదారుల కు వత్తాసు పలుకుతూ పెట్రోల్, వంట గ్యాస్ ధరలు పెంచడం సిగ్గుచేటు అన్నారు. ధరలు, నిరుద్యోగం, ఆకలి, పేదరికం, ద్రవ్యోల్బణం లాంటి సమస్యలను పట్టించుకోకుండా, పరిష్కరించకుండ "మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు" ఇట్లా ప్రజలను మరింత భారం వేయడం శోచనీయం అన్నారు.హోకేంద్రం పేదల పొట్టకొట్టడం తప్ప పేదలను ఆదుకున్నది లేదన్నారు. ఇప్పటికైనా ప్రధాని మోడీ పెంచిన ధరలను తగ్గించాలని వారు డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో, సీపీఐ(ఎం ఎల్)మాస్ లైన్‌హోపాల్వంచ పట్టణ కార్యదర్శిహో రాయబారపు వెంకటేశ్వారావు, ప్రగతిశీల మహిళా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకురాలు కల్లూరి పద్మ, నాయకులు కుంజా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల శిబిరం





**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు పాల్వంచ సబ్ డివిజన్ పోలీస్ అధికారి సతీష్ కుమార్ సూచనలతో పాల్వంచ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు సిబ్బంది, వారి కుటుంబాలకు గురువారం ఉచితంగా కంటి పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాల్వంచ డిఎస్పి సతీష్ మాట్లాడుతూ శరత్ మాక్సివిజన్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో పోలీస్ అధికారులు, సిబ్బంది కొరకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రతి మనిషికి శరీరంలోని అన్ని అవయవాలలో కళ్ళు చాలా ప్రధానమైనవి అని అన్నారు.ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కంటిచూపును ఎప్పటికప్పుడు సరిగా కాపాడుకోగలిగితేనే మన దైనందిన కార్యక్రమాలను సరిగ్గా చేసుకోగలమని తెలిపారు.పోలీసు అధికారులు,సిబ్బంది, కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు కంట పరీక్షలు చేయించుకోవాల్సిందిగా కోరారు. అనంతరం ఈ కార్యక్రమంలో సుమారుగా 150 మందికి పైగా కంటి పరీక్షలు (స్క్రీనింగ్,డిస్టెన్స్ విజిబిలిటీ టెస్ట్) చేయించుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ సిఐ సతీష్ ,ఎస్సైలు సుమన్, బిక్షం, రాఘవ,రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# పేదలను లూటి చేసి కార్పోరేట్ల ఖజానా నింపుతున్న మోడీ





- అధిక ధరలతో దోపిడికి పాల్పడుతున్న కేంద్రంపై తిరగబడాలి
- పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోకుంటే ఉద్యమాల ఉధృతిని పెంచుతాం
- గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని ఖాళీ సిలిండర్లతో ర్యాలీ, ధర్నా

**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్) –** గ్యాస్, ఇందన, నిత్యావసర సరుకుల ధరలను అడ్డుగోలుగా పెంచుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ల ఖజానాను నింపుతోందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, సిపిఐ చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి విమర్శించారు. పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని, నిత్యావసరాల ధరలు, ఇందన ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ గురువారం సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శేషగిరిభవన్ నుంచి బస్టాండు సెంటర్ వరకు ఖాళీ సీలిండర్లతో ర్యాలీ నిర్వహించారు.అనంతరం అమరవీరుల స్తూపం సెంటర్లో మానవాహారం చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏడేళ్ళ మోడీ పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని, పెట్రోల్, డీజిల్ ధరలతో సామాన్య, మధ్యతరగతి వర్గాలు సతమతమవుతున్నారని, నిత్యావసరంగా ఉన్న వంట గ్యాస్ ధరను మునుపెన్నడూ లేని విధంగా పెంచి భారం మోపుతున్నారన్నారు. కార్పోరేట్ కంపెనీలకు గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యావసరాలను పెంచుకునే వెసులుబాటు కల్పించిన కేంద్రం సామాన్యుల నడ్డి విరుస్తోందని విమర్శించారు. ఇప్పటికే నిత్యావసర వస్తుల ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతున్న సామాన్యులు గ్యాస్ ధరల పెరుగుదలతోమరింత కష్టాల్లోకి నెట్టివేయబడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కుటుంబ భారాన్ని మోసే మహిళలను ఇబ్బందుల్లోకి నెట్టివేస్తే వారి ఆగ్రహాన్ని పాలకులు చవిచూడక తప్పదని హెచ్చరించారు. పెంచిన గ్యాస్, పెట్రో ఉత్పత్తులు, నిత్యావసర సరుకులను సామాన్యులకు అందుబాటులోకి తేవాలని లేనిపక్షంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామ హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు జి వీరాస్వామి, గెద్దాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, ఎస్ కె ఫహీమ్, రత్నకుమారి, ధనలక్ష్మి, జె గట్టయ్య, ధర్మరాజు, యూసుఫ్, పాటి మోహన్, నేరెళ్ల రమేష్, గుత్తుల శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణ చారి, దుర్గ, విజయలక్ష్మి, శ్రీను, జహీర్, విజయలక్ష్మి, షమీమ్, రసూల్, వినయ్, చందర్, విన్నారని, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత పాలిసెట్ శిక్షణా తరగతుల నిర్వహణ



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు ఏరియా లో 2025 విద్యా సంవత్సరం లో పదవ తరగతి పరీక్షలకు హాజరైన విద్యార్థులకు ఉచితంగా పాలీసెట్ శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు ఏరియా జనరల్ మేనేజర్ వి కృష్ణయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఇల్లందు సింగరేణి కాలరీస్ ఏడెడ్ ఉన్నత పాఠశాలలో ఈనెల 10 వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణను స్థానిక విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు ఇల్లందు ఏరియా సింగరేణి పాఠశాల హెడ్మాస్టర్ ను సంప్రదించగలరని తెలిపారు.

# రైతులకు అందుబాటులో ఉండటమే సొసైటీ పాలకవర్గం ధ్యేయం

### రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, సొసైటీ చైర్మన్ కొత్వాల



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** రైతులకు అందుబాటులో వుంది, వారికి సేవ చేయడమే ధ్యేయంగా పాల్వంచ సొసైటీ పాలకవర్గం పనిచేస్తున్నదని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సొసైటీ కార్యాలయంలో గురువారం పాలకవర్గం సభ్యులు, వ్యవసాయ శాఖాధికారులతో కలిసి సన్నాహక సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ రైతుల నుండి యాసంగి ధాన్యం కొనుగోలుకు పాల్వంచ సొసైటీ ద్వారా 5 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, రైతులు 17 తేమ శాతం మించకుండా కేంద్రానికి తీసుకురావాలన్నారు. ఆధార్, బ్యాంకు ఖాతా బుక్, భూమికి సంబందించిన పత్రాలు తీసుకురావాలన్నారు.గత వారం రోజులుగా వర్షాలు కురుస్తున్నాయని, వ్యవసాయ శాఖాధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. రైతులు సకాలంలో వడ్డీ చెల్లించి, వడ్డీ రాయితీని పొందాలని కొత్వాల కోరారు.ఈ కార్యక్రమాల్లో మండల వ్యవసాయ శాఖాధికారి పి శంభోశంకర్, సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామ్ మోహనరావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, జరబన సీతారాంబాబు, మైనేని వెంకటేశ్వరరావు, సామా జనార్ధనరెడ్డి, నిమ్మల సువర్ణ, ఈఈఓలు సత్యం, సుజాత, శాంతి, సొసైటీ సిఈఓ జి లక్ష్మీనారాయణ, సురేందర్ రెడ్డి, లక్ష్మి, శోభారాణి, తదితరులుపాల్గొన్నారు.

# నూతన బొగ్గు గనుల ప్రారంభానికి ఐఎన్‌టీయూసీ కృషి

### యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి లో నూతన బొగ్గు గనుల ఏర్పాటుకు ఐఎన్‌టియూసీ కృషి చేస్తున్నదని యూనియన్ సెక్రటరీ జనరల్ ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం జెకె ఫై ఓసి లో ఏర్పాటుచేసిన గేట్ మీటింగ్లో జనక్ ప్రసాద్ ప్రసంగించారు. సింగరేణి సంస్థ పుట్టినిల్లు అయిన ఇల్లందు మనుగడ ప్రశ్నార్థంకంగా మారిందని, కాపాడుకోవలసిన బాధ్యత మనందరిమీద ఉందన్నారు. గత పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో కార్మిక సంక్షేమాన్ని పక్కకు పెట్టి ఫైరవీలకే పెద్దపీట వేశారని ఆయన ఆరోపించారు. ప్రధాని మోదీ తో టిఆర్ఎస్ నేతలు చేతులు కలిపి వేలంపాట లో పాల్గొనకుండా సింగరేణి బ్లాకులను ప్రవేటు అంటే కెసిఆర్ బినామీలకు వచ్చేలా చేశారని ఆరోపించారు. ఒడిస్సా లోని నైని బొగ్గు బ్లాకు లో తట్టెడు మట్టి కూడా తీయకుండా నిర్లక్ష్యం చేస్తే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చాక ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇతర మంత్రుల సహకారంతో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి తో మాట్లాడి ఉత్పత్తి వచ్చేలా చేయటమే కాకుండా థర్మల్ పవర్ ప్లాంట్ వచ్చేలా చర్యలు తీసుకున్నారని అన్నారు. సింగరేణి లో కాంట్రాక్టు కార్మికుడు లేరు అని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన కేసీఆర్ చెప్తే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి వ్యాప్తంగా ఉన్న 25 వేల మందికి లాభాల లో నుండి రూ.5 వేలు వాటా ఇచ్చామని తెలిపారు. అంతే కాకుండా తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన కనీస వేతనం సలహా మండలి చైర్మన్ బాధ్యత తో రాష్ట్రంలో ఉన్న కోటి ఇరవై లక్షల మంది కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికుల వేతన సవరణ త్వతలోనే పూర్తి అవ్వుతుందని తెలిపారు.రానున్న రోజుల్లో సింగరేణి లో పివిఎన్ఆర్ఓసి, జీడికే 11 ఓసి,ఆర్కె సెవెన్ 11 ఓసి,కేకే వన్, ఫైవ్ ఓసి, చెన్నూరు ఓసి,తాడిచెర్ల కోసిటు, శ్రావణపల్లి ఓసి,సత్తుపల్లి బ్లాక్ కోసం కృషి చేస్తున్నామని అన్నారు. యూనియన్ అధ్యక్షులు డా. జి సంజీవ రెడ్డి నాయత్వంలో సింగరేణి మనుగడ కార్మికుల సంక్షేమం కోసం ఐఎన్ టియూసి పోరాడుతుందని తెలిపారు. అనంతరం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ .కృష్ణ మోహన్ రావు డీజీఎం తో కలసి స్థానిక ఓసీ సమస్యలు చర్చించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం జేకే 5 ఓసీ పిట్ సెక్రటరీ నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించగా వైస్ ప్రెసిడెంట్ జే వెంకటేశ్వర్లు, సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహ రెడ్డి, త్యాగరాజన్, జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్ , రిజినల్ జనరల్ సెక్రటరీలు ఆల్బర్ట్, గోచికొండ సత్యనారాయణ,భూక్యా నాగేశ్వర్ , డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎండి.మెహబూబ్ , కళ్లెం కోటిరెడ్డి, మరియు సెంట్రల్ నాయకులు కొండూరి చిన్న, బాబు, ఈర్య నాయక్, కంకిపాటి రామారావు, కాంగ్రెస్ నాయకులు దానియల్, ఇతర నాయకులు కార్మికులు , కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదర్శ కమ్యూనిస్టు... మహ్మద్ రజబ్ ఆలి

### వర్ధంతి సభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె సారయ్య




**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పట్టణ సమితి ఆద్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మాజీ శాసనసభ్యుడు అమరజీవి మహ్మద్ రజబ్ ఆలి 29 వ వర్ధంతి సభ నిర్వహించారు. తొలుత సిపిఐ రాష్ట్ర సమితి సబ్యులు కె సారయ్య రజబ్ఆలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ మహ్మద్ రజబ్ఆలి 1920లొ ఉమ్మడి ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలోని పాపటపల్లి గ్రామంలో జన్మించారని, వారి విద్యాభ్యాసం వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలో కొనసాగిందని అన్నారు. తులత ప్రభుత్వ ఉపాద్యాయుడుగా ఉట్కూర్ గ్రామంలో పని చేసారని గుర్తు చేశారు. తదుపరి ఉపాధ్యా వృత్తిని వదిలేసుకొని హైదరాబాద్ నందు గల ప్రభుత్వ ప్రెస్ నందు తెలుగు, ఊర్దూ అనువాదకునిగా ఆయన పనిచెసారని అన్నారు. అయనా రాజకీయ ప్రస్థానం ఖమ్మం జిల్లాలో వివిధ నియోజకవర్గాల నుండి 7 సార్లు శాసనసభ్యులుగా ఎన్నికైనారని, ఖమ్మం జిల్లా రాజకీయాల్లో ప్రముఖ పాత్ర పోషించారని ఖమ్మం జిల్లాలో పార్టీ విస్తరణ కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించారని పేర్కొన్నారు. బంజారాల అభ్యున్నతికి కోసం విశేషంగా కృషి చేసారని, అందుకే అందరూ లంబాడోల్ల రాందాస్ అని పిలిచే వారని, ఇల్లందు ప్రాంతంలో అనేక సందర్భాల్లో స్థానిక సమస్యలు మరియు సింగరేణి కార్మికుల సమస్యలపై స్పందించిన మహనీయులు రజబ్ఆలి అని కొనియాడారు.

# ఆదర్శ కమ్యూనిస్టు, ప్రజా నాయకుడు మహ్మద్ రజబ్ అలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎసకె.సాబీర్ పాషా

### రజబ్అలీ భవన్లో ఘనంగా రజబ్ అలి వర్ధంతి



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ఆదర్శ కమ్యూనిస్టు, ప్రజానాయకుడు మహ్మద్ రజబ్ అలి అని ఆయన సిద్ధాంతాలను సాధించడమే ఆయనకు నిజమైన నివాళిఅని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్ రావు అన్నారు. గురువారం చుంచుపల్లి మండల సిపిఐ కార్యాలయంలో మహ్మద్ రజబ్ అలి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత రజబ్ అలి చిత్రపతానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలోన అయన మాట్లాడుతూ రజబ్ అలీ తన కుటుంబం కంటే పోరాటానికే ఎక్కువ ప్రాధాన్యమిచ్చారని తెలిపారు. సుజాత నగర్ ఎమ్మెల్యేగా సుధీర్గకాలం పనిచేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతోపాటు అన్ని వర్గాల ప్రజలకు, ముఖ్యంగా హరిజన, గిరిపనులకు అందుబాటులో ఉంటూ వారిలో ఒక వ్యక్తిగా మెలిగిన వ్యక్తి రజబలి అని కొనియాడారు. ఆదర్శవంతమైన రాజకీయాలనుబి కొనసాగించిన ఆయనలాంటి వారికి నేటితరం స్పూర్తిగా తీసుకోవాలని ఆకాంక్షించారు. పదవులకోసం కాకుండా సామాన్యుల కోసం పోరాడిన ప్రజానేత అని పేర్కొన్నారు. రజబ్ అలి ఆశించిన మార్పులు సమాజంలో ఇంకా రాలేదని వాటికోసం పోరాడాల్సిన అవసరం కమ్యూనిస్టు కార్యకర్తలపై ఉందన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, పొలమూరి శ్రీనివాస్, రత్నకుమారి, భూక్యా శ్రీనివాస్, భాగం మహేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్ విభాగం వైద్య సేవల అభినందనీయం

**– ఘనంగా హోమియో వ్యవస్థాపకులు శామ్యూల్ హనేమాన్ జయంతి వేడుకలు.**

**– డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్ నాయక్**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

హోమియోపతి వ్యవస్థాపకులు డాక్టర్ శామ్యూల్ హనేమాన్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఆయుష్ విభాగం హోమియోపతి డాక్టర్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో డాక్టర్ సామ్యూల్ హన్మాన్ చిత్రపటానికి పూలమాలలు అర్పించారు. పెనుబల్లి వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్, వైద్యురాలు డాక్టర్ స్రవంతి జ్యోతి ప్రజ్వలన చేసి కేకును కత్తిరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ... హోమియో వైద్య సేవలు జిల్లాలోనే పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి హాయ్ ఆయుష్ విభాగం ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. హోమియోపతి వైద్యులు శ్రీనివాస్ నాయక్ అందిస్తున్న సేవలను ప్రశంసించి అభినందించారు. అలాగే ఆయుష్ విభాగంలో యోగ తెరఫీని ప్రవేశపెట్టి యోగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని యోగ మాస్టర్ రామకృష్ణ సేవలను అభినందించారు. హోమియో వైద్యులు శ్రీనివాస్ మాట్లాడుతూ... అన్ని రకాల రుగ్మతలకు హోమియో వైద్యం ద్వారా సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం ఆరుగురు సిబ్బందితో వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు. పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని ఆయుష్ విభాగంలో ఆయుష్ ఆరోగ్య మందిర్, ఆయుష్ హోమియో వైద్య నిరంతర సేవలు, ఆయుష్ యోగ సెంటర్ ఆయుర్వేద డిస్పెన్సరీ మూడు బ్లాకులుగా వైద్యం సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అనంతరం యోగా శిక్షణలో నిరంతరం పాల్గొంటున్న బొగ్గవరపు కోటేశ్వరావుని శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. అలాగే హోమియో వైద్యులు శ్రీనివాస్ నాయక్ ని యోగ మాస్టర్ రామకృష్ణను సత్కరించారు. ఈ కార్యక్రమంలో చలమాల విఠల్రావు, వంగ గిరిజాపతి, వెంకటేశ్వరావు, గాయం తిరుపతిరావు, కాటినేని శ్రీనివాసరావు, తడికమళ్ళ చిరంజీవి ఆయుష్ సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్

**కల్లూరు ఏప్రిల్10(సూర్య న్యూస్):**



మండల పరిధి చంద్రుపట్ల గ్రామంలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సన్నబియానికి బోనస్ ఖమ్మం జిల్లాలోని అత్యధికంగా కల్లూరు మండలం రైతులకు అందిందని, మళ్లీ ఇప్పుడు కూడా సన్నరకం వడ్లకు బోనస్ ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని దీన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, ఏ ఓ రూప,ఏ ఈ ఓ శిరీష ,కల్లూరుమార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగనబోయిన పుల్లారావు, చెన్నూర్ సొసైటీ సీఈఓ మురళి, చంద్రుపట్ల గ్రామ కార్యదర్శి లక్ష్మణ్, చెన్నూరు సొసైటీ డైరెక్టర్లు పరిగెడుపు వెంకటేశ్వర్లు, కాటంనేని వెంకటేశ్వరరావు, జక్కంపూడి కిషోర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, చంద్రుపట్ల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామ రైతులు కాటంనేని బాబురావు, తూము నరసింహారావు,రాయి నాగేశ్వరరావు, ఆముదాల శ్రీను వల్లపునేని అప్పారావు, తిప్పారెడ్డి రామ నరసింహారావు, కోలా సత్యం, నెల్లూరు జగదీష్, దుగ్గిరాల సీతారాములు, పరిగడుపు బాబురావు, బర్రె భారతిరాజా, జినుగు విజయదాస్, గోస్ అంజయ్య,కోమటి సాయి, పరిగడుపు మహేష్, పరిగడుపు వెంకటేశ్వర్లు (ఖాతా మేస్త్రి) ఉబ్బల రాంబాబు,నాగరాజు కోమటి వెంకటనారాయణ, చప్పిడి నారాయణ రావు, చప్పిడి నరసింహారావు, చప్పిడి గోపాలరావు, చీపు శీను,లింగన బోయిన శీను , లింగనబోయిన వెంకట నారాయణ, పైళ్ల పుల్లారావు, నాగేశ్వరావు, చిరంజీవి, వలరాజు, గ్రామ రైతులు, మద్యబోయిన సత్యం బొట్టు నరసింహారావు, దొడ్డపునేని వెంకటేశ్వరరావు, కుక్క వెంకటేశ్వర్లు, దొడ్డపునేని రవి, వల్లభనేని శీను, గొల్లమందల ప్రసాద్, వల్లపునేని రవి, కొమ్మినేని రాము తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ క్రియాశీలక సభ్యుల సమావేశం

**కల్లూరు ఏప్రిల్10(సూర్య న్యూస్):**



సంఘటన పర్వ్, సదస్యతా అభియాన్, సంస్థాగత అభియాన్, మండల కార్యశాల కల్లూరు మండల అధ్యక్షులు గుమ్మ రామకృష్ణ అధ్యక్షతన ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆదేశాల మేరకు క్రియాశీలక సభ్యులతో గురువారం కల్లూరు లో నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు , పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ వి రమేష్ పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ను సన్మానించారు. ఈ సందర్భంగా నంబూరి రామలింగేశ్వ రావు మాట్లాడుతూ రాబోవు రోజులలో జరిగే ప్రతి ఎన్నికలలో పార్టీ తరపున నిలబడే అభ్యర్థులకు పూర్తి స్థాయిలో మద్దతు ఉంటుంది అని, ప్రజలు బిజెపి పార్టీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారు అని, ప్రతి కార్యకర్త కష్టపడి పని చేస్తే బిజెపి దే అధికారం అని, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ కి ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఉంది అని, ఇచ్చిన హామీ ఒక్కటి కూడా అమలు చేయడం లేదని అన్నారు. 10 ఏండ్లు బి ఆర్ ఎస్ పాలన చూసారు, ఏడాదిన్నర కాంగ్రెస్ పాలన చూసారు, ఈ ఒక్కసారి బీజేపీ కి అధికారం ఇద్దామని చర్చించుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండపూనేని అనిల్, మండవ వెంకటరామిరెడ్డి,శీలం వెంకటమ్మ,ఆపతి రామారావు, నరేష్, టి. పెద్ద పుల్లారావు పానుగంటి కృష్ణయ్య,జంగిలి దుర్గాప్రసాద్, పసుపులేటి సుబ్బారావు, కురువెళ్ళి కృష్ణమాచారి, బుర్రి వెంకటరమయ్య,బానోత్ రాజ్ కుమార్,దేవర రమేష్,అనంగి నరసింహారావు,కేలోత్ కృష్ణ, బీమరాజు వంగల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ డ్రైవింగ్‌లపై ప్రత్యేక దృష్టి పెట్టిన ట్రాఫిక్ పోలీసులు

**–మైనర్ డ్రైవర్లపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు.**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు స్కూల్ విద్యార్థుల వేసవి సెలవులు దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ పోలీసులు ప్రతిరోజు నగరంలో వాహనాల తనిఖీలు చేపడుతున్నారని తెలిపారు. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన తనిఖీలో ర్యాష్ డ్రైవింగ్ అదేవిధంగా మైనర్లు బైకులు, కార్లు నడుపుతూ పట్టుబడ్డుతున్నారని తెలిపారు. గతంలో మైనర్ డ్రైవింగ్ చేస్తు పోలీసు వారికి పట్టుబడితే జరిమానా వేసి , తల్లిదండ్రులు కి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించడం జరిగిందని, ఇక నుంచి డ్రైవింగ్ చేస్తున్న మైనర్ల వాహనాలు సీజ్ చేసి, వారితో పాటు వారి తల్లిదండ్రులను న్యాయస్థానంలో హాజరు పరచడం జరుగుతుందని తద్వారా న్యాయ స్థానం శిక్ష / జరిమానా విధించే అవకాశం వుంటుందని అన్నారు. కాబట్టే ఇకనైనా తల్లిదండ్రులు మైనర్ లకు వాహనం ఇవ్వకూడదని విజ్ఞప్తి చేశారు. కొందరు యువకులు ద్విచక్ర వాహనాలకు సంబంధిత సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్పుచేసి అధిక శబ్దం వచ్చే వాటినిఅమర్చుతూ..పాదచారులను భయభ్రాంతులు కలిగేలా రోడ్లపై అకస్మాత్తుగా వింత శబ్దాలు చేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, హారన్లను సైతం అదే తరహాలో అమర్చుతున్నారని, అటువంటి వారి ఆట కట్టించేందుకు ట్రాఫిక్ పోలీసు దృష్టి సారించి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలకు తీసుకుంటున్నారని తెలిపారు. అదేవిధంగా లైసెన్సు, నంబర్ ప్లేట్ నంబర్ సక్రమంగా లేని, నంబర్ ట్యాంపారింగ్ కలిగిన, నంబర్ తుడిపివేసిన వాహనాలను గుర్తించేందుకు తనిఖీలు చేస్తున్నామని పట్టుబడిన వాహనాలపై అయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

# గ్యాస్ డీజల్ పెట్రోల్ ధరలు తగ్గించాలి

**–సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు తేలే రాకేష్**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**




కేంద్ర బీజేపీ ప్రభుత్వం గ్యాస్ ధరను 50 రూపాయలు, డీజల్ పెట్రోల్ ధరలను 2 రూపాయలు చొప్పున పెంచడాన్ని ప్రజలను లూటి చేసే చర్యగా సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) బావిస్తూ తీవ్రంగా నిరశిస్తుంది అని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు తేలే రాకేష్ అన్నారు. గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలను పెంచడాని నిరసిస్తూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కామేపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం కామేపల్లి మండల కేంద్రంలో గ్యాస్ సిలిండర్ తో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తేలే రాకేష్ మాట్లాడుతూ ఇప్పటికే %+%% పేరుతో ప్రజల జేబులు గుల్ల చేస్తుంది. ధరల పెరుగుదలతో మరోపక్క సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారు. నిరుద్యోగం, అసంఘటిత రంగం, మధ్యతరగతి, రైతాంగం బీజేపీ విధానాలతో బతుకు భారమై సతమతమవుతున్నది. మోదీ, షాలు అంటే మోసాలు దేశ వనరులను బడా కార్పొరేట్లకు కట్టబెడుతూ, వారికి రాయితీలు, బకాయిలు రద్దు చేస్తూ.... ప్రజల మీద భారాలు మోపుతూ... ఈ మోసపూరిత విధానాలను కప్పిపెట్టుకోవడానికి మత ఉన్మాదాలను రెచ్చగొడుతున్నారు. ఫాసిస్ట్ విధానంతో నోళ్లు మూయిసు న్నారు. అమెరికా బెదిరింపులకు తలొగ్గి సుంకాలు తగ్గిస్తున్నారు .ఇప్పటికే గ్యాస్, పెట్రోల్ డీజిల్ ఉత్పత్తుల ధరలు అనేకసార్లు పెరిగాయి. దాని మీద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇబ్బడిముబ్బడిగా దోచుకుంటున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో లో బ్యారల్ ధర తగ్గుతుంటే.... మన దేశములో పెంచడం దుర్మార్గ చర్య.పెంచిన నిత్యవసర వస్తువులతోపాటు గ్యాస్, పెట్రోల్, డీజిల్ ఉత్పత్తుల ధరలు తగ్గించాలని వారు డిమాండ్ చేశారు బీజేపీ ప్రభుత్వ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మాస్ లైన్ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలను ఉధృతం చేస్తామని రాకేష్ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మాస్ లైన్ నాయకులు స్థానికులు వసంతరావు రహీం ఉమా సైదాబీ రహమాన్ బి రాంబాయి రమాదేవి తోట సావిత్రి నాగేంద్ర హుస్సేన్ బి సప్రియ రాములమ్మ పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**- లబ్ధిదారులకు అందించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్**

**- డిసిసి ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గురువారం లబ్ధిదారులకు అందజేశారు. పెనుబల్లి మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో పెనుబల్లి మండలానికి చెందిన 68 మంది లబ్ధిదారులకు 23,59,000 రూపాయలు విలువగల సీఎంఆర్ ఎఫ్ చెక్కులు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,డాక్టర్ మట్టా దయానంద్, ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు పువళ్ళ దుర్గాప్రసాద్ స్వయంగా అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు బట్టి, తుమ్మల, పొంగులేటి లకు పెనుబల్లి మండల ప్రజల తరఫున సత్తుపల్లి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్ పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల ప్రపంచం.. వెరైటీ థీమ్స్

**-ఇండోర్ ఏసి, అవుట్ డోర్ ప్రత్యేకత**





**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**

ఖమ్మంలో తొలి సారిగా హైదరాబాద్ కు ధీటుగా కొత్త బస్టాండ్ కి అతి చేరువలో ఖమ్మం రాపర్తి నగర్ లోని వివేకానంద కాలనీ – 3 లో భారీ సువిశాల స్థలంలో " కుట్టీస్ బేబీ" బిగ్గెస్ట్ ఇండోర్ అండ్ అవుట్ డోర్ స్టూడియో ఏర్పాటు చేశారు. బేబీ షూట్స్ తో పాటు మెటర్నిటీ షూట్, మంగళ స్నానాలు , సంగీత్ ఈవెంట్స్, కిట్టి పార్టీస్ లాంటి వాటితో పాటు బర్త్ డే వేడుకలు వంటి అనేక శుభకార్యాలను 100 మందితో ఈజీగా చేసుకునే విధంగా అన్ని హంగులు సౌకర్యాలతో అత్యాధునికంగా ఇక్కడ తీర్చిదిద్దారు. గురువారం ఈ స్టూడియో ను ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభి ంచారు. కోర్టు, పోలీస్ స్టేషన్, సంగీతం , అంత రిక్షం, వైద్య విభాగం, పల్లె వాతావరణం తదితర థీమ్స్ తో ఇండోర్ ఏసి స్టూడియో ఏర్పాటు చేశారు. అవుట్ డోర్ కూడా ప్రత్యేక ఆకర్షణ గా ఉంది. కిడ్స్, న్యూ బోర్న్ బేబీస్ షూట్ కోసం అందంగా తీర్చిదిద్దారు. ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ నీరజ మాట్లాడుతూ... ఖమ్మంలో పిల్లల ఫోటో షూట్ కోసం ఇంత మంచి ఆహ్లాద వాతావరణంలో ఏర్పాటు చేసిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ హుస్సేన్ ఖాన్ ను ప్రత్యేకంగా అభినంది ంచారు. ఇప్పటి నుండి చిన్న పిల్లల ఫోటో షూట్ కోసం హైదరాబాద్ ఇతర పెద్ద నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఖమ్మంలోనే ఇంత పెద్ద ఎత్తున రూ .లక్షల వ్యయంతో ఏర్పాటు చేయటం మన ఖమ్మం నగరానికి తలమానికమన్నారు. కార్యక్రమంలో 50 వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్, ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ ఫోటోగ్రాఫర్ ఆధ్వర్యంలో : ఫోటోగ్రఫీ రంగంలో ఎన్నో వినూత్నమైన ప్రయోగాలతో తనదైన స్టైల్ తో ఫోటోగ్రఫీ రంగాన్ని కొత్త పుంతలు తొక్కించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎన్నో అవార్డులు రివార్డులు పొంది ఎస్ ఎఫ్ ఎస్ ఖాన్ గా సుపరిచితమైన మీ, మన హుస్సేన్ ఖాన్. ఆల్రెడీ పెద్దపెద్ద వెడ్డింగ్స్, ఈవెంట్స్ లలో తన అత్యద్భుత ఫోటోగ్రఫీతో సోనీ ఫ్యాషన్ స్టూడియో పేరుతో చిరపరిచితమే. ఇప్పుడు అన్ని హంగులు సౌకర్యాలతో అత్యాధునిక కుట్టీస్ బేబీ స్టూడియోను హుస్సేన్ ఖాన్ మన ఖమ్మంలో మనకు అందుబాటులో తేవటం నిజంగా సంతోషదాయకమని అందరూ భావిస్తున్నారు. ప్రారంభ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రాఫి అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు మారగాని వెంకట్ , ఆంధ్రప్రదేశ్ ఫొటోగ్రఫీ చైర్మన్ తమ్మ శ్రీనివాస రెడ్డి చేతుల, జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు దేవర, జిల్లా సెక్రెటరీ పిన్నం కనకరావు, ట్రెజరర్ తిరుపతి రావు ,జిల్లా ఉపాధ్యక్షులు ఒమేగా శ్రీకాంత్ , జిల్లా మాజీ అధ్యక్షులు హరేంద్ర నాథ్, ఖమ్మం టౌన్ అధ్యక్షులు కమఠం రఘు , సెక్రెటరీ కే ఎస్ బాబా, భూమ మధు, కిషోర్, శివ, కార్తిక్,రామోంహన్ పాల్గొన్నారు. క్లిక్ %�డ% క్లిక్ శ్రీనివాస్, బొమ్మల వెంకన్న, తెనాలి నాగు, తెనాలి రవి, కరీంనగర్ వాసు, ఆర్ ఫిల్మ్స్ రవీంద్ర గారు, స్టూడియో ఎన్ మురళి ఇరు రాష్టాల నుండి వచ్చిన పులువురు ప్రముఖ ఫోటోగ్రాఫర్ లు స్టూడియో యజమాని ఖాన్ ను ప్రత్యేకంగా అభినందించారు.

# అందరం ఏకమై రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

**-కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి పథకాలను ప్రజలకు తెలియాలి.**

**- జై బాపు, జై భీమ్, జై సంధాన్ సభ .- పాల్గొన్న పిసిసి అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్.**

**-ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి, -కాంగ్రెస్ నేత డాక్టర్ దయానంద్**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**







దేశ ప్రజలు ఏకతాటిపై వచ్చి అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని, రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడు కుందామని డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ రాగమయి దయానంద్ పిలుపునిచ్చారు. దేశంలో బిజెపి అనుసరిస్తున్న విధానా లను వారు వ్యతిరేకించారు. బిజెపి హిందూయిజాన్ని, హిందువులను మోసం చేస్తుందని దుర్గ ప్రసాద్ అన్నారు. పెనుబల్లి మండలం పెనుబల్లి ఆర్యవైశ్య కళ్యాణ మండపం ఏఐసీసీ పిలుపు మేరకు పెనుబల్లి గ్రామం లో పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్య ంలో " జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ " కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభకు ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు పువాల్ల దుర్గా ప్రసాద్, సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ దేశం లో రాష్ట్ర%శీ% లో మత విద్వేష పార్టీ లను ముఖ్యంగా దేశంలో బీజేపీ పార్టీని తరిమికొట్టాలని అన్నారు. స్వాతంత్రం సాధించిన మహాత్మా గాంధీజీ ని కించపరుస్తూ, వారి త్యాగాలను అవమాన పరుస్తూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ మనకు అందించిన మన హక్కులను కలారాస్తున్న తరుణం లో నేటి సమాజం లో మనం అందరం కలిసికట్టుగా ఏకమై గ్రామ, గ్రామాన గడప గడపకు దేశ గొప్పతనం, మహనీయులు త్యాగాలు, బాపూజీ కన్న కలలు, అంబేద్కర్ రాజ్యాంగ హక్కులు ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచారు. తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చిన హామీలు మాత్రమే కాకుండా ఇవ్వని హామీలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు బట్టి, తుమ్మల, పొంగులేటి ఆధ్వర్యంలో సహకారం తో ఉమ్మడి ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుంది అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోసం ప్రతి ఒక్కరూ కష్టపడాలి అని కార్యకర్తలకు తెలిపారు. ఎమ్యాల్యే రాగమయి దయానంద్ కాంగ్రెస్ ప్రభుత్వం సహకారం తో గెలిచిన 15 నెలలు కాలం లోనే 800 కోట్లు రూపా యలు నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టటం మాములు విషయం కాదని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దుర్గా ప్రసాద్ అన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం ఎలా నిర్వహించాలి అని దిశా నిర్దేశం చేసారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, సోమరాజు సీతారామారావు, చీకటి రామారావు, కీసర శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం జిల్లా బిసి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ఖమ్మం జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్యా, కల్లూరు ఏ యం సి చైర్మన్ భాగం నీరజ, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, పసుమర్తి విశ్వనాథ్, చిన్న స్వామి, చీకటి నరసింహా రావు, షేక్ కరిముల్లా, మేకతొటి కాంతయ్య, ఈడ కమలాకర్, గూడూరు మాధవరెడ్డి, రాధాకృష్ణ, మిట్టపల్లి కిరణ్ కుమార్, పోతురాజు కిషోర్, కావిటి శ్రీను, దొంతు మాధవరావు, వీరబోయిన ప్రకాష్, గాయం శ్రీను, పాకలపాటి సతీష్, కేలోతు సురేష్, పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, మాజీ ఖమ్మం జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ కొండ బాల కోటేశ్వరావు లు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం బోనకల్ మండలం రావినూతల గ్రామంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జునరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై ఉద్యమాలు నిర్వహించిన కేసీఆర్‌కు



తెలంగాణ ప్రజల హృదయాల్లో, చరిత్రలో సుస్థిర స్థానం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, మండల బీఆర్ఎస్ నాయకులు బంధం శ్రీను, బానోతు కొండా, వేమూరి ప్రసాద్, ఉపేందర్, కొనకంచి నాగరాజు, ఇటికాల శ్రీను, గద్దల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రీయ సాగు ఉత్పత్తులతో మెరుగైన ఆరోగ్యం.......

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,

-వారంలోగా రైతులకు మామిడి పండ్ల విక్రయానికి తాత్కాలిక మార్కెట్ ఏర్పాటు

-గ్రాండ్ గాయత్రి హొటల్ లో జరిగిన మామిడి పండ్ల కొనుగోలుదారుల, అమ్మకందార్ల సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్








ఖమ్మం (సూర్య బ్యూరో):

సేంద్రీయ పద్దతుల్లో సాగు చేసిన పంట ఉత్పత్తుల వినియోగం వల్ల మనకు మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం స్థానిక గ్రాండ్ గాయత్రి హొటల్ లో జరిగిన మామిడి పండ్ల కొనుగోలు, అమ్మకందారుల సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా ఏ దేశంలో కూడా లాభదాయక వ్యవసాయం నడవడం లేదని, అమెరికా, ఇంగ్లాండ్, రష్యా, యూరోప్ లాంటి దేశాలలో కూడా ప్రభుత్వ సబ్సిడీ 90 శాతం వరకు ఉంటేనే వ్యవసాయం చేయగలుగుతున్నారని, నేటికీ వారి ఆహారం కూడా చాలా వరకు మన దేశం నుంచి వెళుతుందని తెలిపారు.

అభివృద్ధి అంటే కేవలం పరిశ్రమలు, ఉత్పత్తి రంగాలు మాత్రమే కాదని, మనమంతా వ్యవసాయ కుటుంబాల నుంచి వచ్చామని, వ్యవసాయాన్ని మరిచిపోతే మన అస్తిత్వం కోల్పోతామని అన్నారు. వ్యవసాయం ఉంటేనే మనకు ఆహార భద్రత ఉంటుందని, 50 సంవత్సరాల క్రితం దేశంలో ఆహార సంక్షోభం ఉండేదని, అమెరికా వంటి దేశాలు అందించే ధాన్యంపై ఆధార పడ్డామని, హరిత విప్లవం తర్వాత దేశం ఆహార స్వాలంభన సాధించిందని కలెక్టర్ తెలిపారు.ఆరోగ్యంగా కూడా మన దేశం ఎదగాలని, మన పూర్వీకులు చాలా ఆరోగ్యంగా ఉన్నారని, మన జనరేషన్ లో మాత్రం ఆరోగ్యం తగ్గిపోతుందని అన్నారు. సేంద్రీయ వ్యవసాయం ప్రస్తుతం చాలా అవసరమని అన్నారు. ఎరువులు, మందులు వాడకుండా పండించిన వ్యవసాయ పంటలు ఆరోగ్యంగా ఉంటాయని అన్నారు.మార్కెట్ లో రైతులకు మంచి రేటు అందించాలని, రైతులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నామని, రైతు ఒత్తిడితో తన పంట అమ్మకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో వారం రోజులలో మామిడి పండ్ల అమ్మకం కోసం తాత్కాలిక మార్కెట్ ఏర్పాటు చేస్తామని, రైతులు నేరుగా వినియోగదారులకు పండ్లు అమ్ముకోవచ్చని అన్నారు. రాబోయే సంవత్సరంలో మార్కెటింగ్ సీజన్ సమయానికి జిల్లా మంత్రి వర్యులతో చర్చించి శాశ్వతంగా మామిడి పండ్ల మార్కెట్ ఏర్పాటుకు కృషి చేస్తామని కలెక్టర్ అన్నారు.మధ్యవర్తులను వీలైనంత మేరకు తగ్గిస్తూ అధిక లాభం రైతులకు చేకూరేలా కృషి చేస్తామని అన్నారు. రైతులకు అర్థమయ్యేలా వ్యవసాయ అధికారులు సూచనలు జారీ చేయాల్సి ఉంటుందని, ప్రతి నెలా జిల్లాలో రైతు సదస్సులు పొలాల్లో పెట్టుకోవాలని, బాగా పంటలు పండిస్తున్న రైతుల దగ్గరకు ఇతర రైతులను తీసుకుని వెళ్తున్నామని అన్నారు.కార్యక్రమంలో సమావేశానికి సంబంధించి బ్రోచర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. అధికారులు మామిడి సాగు, కోతలు, సస్యరక్షణ, మార్కెటింగ్ పై అవగాహన కల్పించారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో రైతు కమీషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి, హార్టికల్చర్ జెడి బాబు, ఆపేడ మేనేజర్ నాయుడు, యూనివర్సిటీ డైరెక్టర్ కిరణ్, రైతు నాయకులు నల్లమల వెంకటేశ్వర్లు, గుత్తా వెంకటేశ్వర్లు, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, జిల్లా హార్టికల్చర్ సెరికల్చర్ అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, హార్టికల్చర్ అధికారులు వేణు, నగేష్, విష్ణు, అపర్ణ, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 11న నిర్వహించు శ్రీ మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి కార్యక్రమం విజయవంతం చేయాలి........

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




ఖమ్మం (సూర్య బ్యూరో):

నేడు (ఏప్రిల్ 11న) నిర్వహించు శ్రీ మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి కార్యక్రమం విజయ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతోత్సవ కార్యక్రమము అధికారికంగా నిర్వహించనున్నట్లు, ఏప్రిల్ 11న ఉదయం 9.00 గంటలకు శ్రీ శ్రీ సర్కిల్ వద్ద ఉన్న శ్రీ మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాలాంకరణ, తదుపరి ఉదయం 10.00 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో వారి చిత్రపటానికి పూలమాలాంకరణ నిర్వహించబడును .జిల్లాలోని బి.సి. కులస్థులు, బి.సి. సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఖమ్మం ప్రజలు ఇట్టి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## భీమా నగదును అందించిన సొసైటీ ఛైర్మన్ సాంబశివరావు



ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- మండల పరిధిలోని అయ్యవారిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సభ్యులైన నరసింహాపురం గ్రామానికి చెందిన షైక్.ఖాసిమ్ సాహెబ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఖాసీమ్ సాహెబ్ అయ్యవారిగూడెం సహకార సంఘంలో సభ్యత్వం ఉండటంతో ప్రభుత్వం నుంచి మంజూరైన 50వేల రూపాయల బీమా చెక్కును ఆయన భార్య హిమాంబీ కి సొసైటీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు గురువారం డిసిసిబి బ్యాంకు నందు జరిగిన కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ ఛైర్మన్ సాంబశివరావు మాట్లాడుతూ రైతుల పక్షపాతిగా సహకార సంఘాలు పనిచేస్తున్నాయని, సహకార సంఘ సేవలు ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమము లో మేనేజర్ దివ్య, అసిస్టెంట్ మేనేజర్ సుధాకర్,జానీ, క్యాషియర్ మౌనిక, సీఈవో మోహనరావు,సొసైటీ సిబ్బంది మురళి, రమణ రెడ్డి, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి.....

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,-న్యాణమైన పంటకు తాళ్ పేరుతో ధాన్యంలో కోతలు పెట్టవద్దులి

-రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని 24 గంటలలో రైస్ మిల్లులకు తరలించాలిలి

-నేలకొండపల్లి మండలంలో క్షేత్రస్ధాయిలో పర్యటించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్







ఖమ్మం సూర్య మేజర్ న్యూస్... /నేలకొండపల్లి ఏప్రిల్-10:

కొనుగోలు కేంద్రాలకు రైతుల వద్ద నుంచి వచ్చిన వెంటనే ధాన్యం నాణ్యత ప్రమాణాలు పరిశీలించి పూర్తిస్ధాయిలో కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్, నేలకొండపల్లి మండలంలో పర్యటించారు. నేలకొండపల్లి గ్రామ శివారులోని పంట కోతకోస్తున్న వ్యవసాయ పొలాల్లోకి వెళ్లి రైతులతో, కలెక్టర్ ముచ్చటించారు. హార్వెస్టర్ యంత్రంతో వరి పంటకోసే పద్దతిని రైతులతో కలిసి పోలంలో నడుస్తూ క్షేత్రస్ధాయిలో పరిశీలించారు. రైతులతో కలిసి సమిష్టిగా కూర్చొని ఇంకా ఎంటి పెద్దాయనా కష్టాలు అంటూ కలెక్టర్ వారితో సంభాషించారు. ధాన్యం కొనుగోలు లో గత సీజన్ లో జరిగిన తప్పులను, కష్టాలను సరిచేయడానికి మీ దగ్గర సలహాలు ఏమైనా ఉన్నాయా అంటూ అడిగారు. ధాన్యం కొనుగోలులో తాళ్ పేరుతో అధికంగా కోత చేస్తున్నారని, కోనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్ని బ్యాగులు, టార్పాలిన్ సంచులు అందజేయాలని కలెక్టర్ కు రైతులు విన్నవించుకున్నారు. తక్షణమే స్పందించిన కలెక్టర్ నాణ్యమైన ధాన్యానికి కూడా కోతలు విధించాలని ప్రయత్నిస్తే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టంగా తెలిపారు. ఆనతరం నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్, ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులతో మాట్లాడుతూ.. ఎన్ని ఎకరాలలో పంట సాగు చేశారు, ఎంత దిగుబడి వచ్చింది, కొనుగోలు కేంద్రాలకు పంట తెచ్చి ఎన్ని రోజులు అవుతుంది, తేమ శాతం ఎంత ఉంది, టార్పాలిన్ కవర్లు ఇస్తున్నారా, మొదలగు వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలలో రిజిస్టర్ లను చూసి, రైతుల ధాన్యం తేమశాతం పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసంˆమైన మేర గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచామని అన్నారు. వర్షాభావ పరిస్ధితుల్లో అప్రమత్తంగా ఉంటూ పంటకు టార్పాలిన్ కవర్లు కప్పాలని కలెక్టర్ తెలిపారు. తేమ రాగానే వడ్లకు కాంటా వేయాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటి కప్పుడు ఓపిఎంఎస్ లో నమోదు చేయాలని తెలిపారు. కొనుగోలు చేసిన 24 గంటలలో రైస్ మిల్లులకు తరలించాలని, అవసరమైన వాహనాలు సన్నద్ధం చేసుకోవాలని ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని, వేసవి కాలం నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు మౌళిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. చల్లని త్రాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకేట్లు, నీడ ఉండేలా గ్రీన్ టెంట్ చూసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు.సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం ప్రత్యేకంగా క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని, ఇది ప్రత్యేకంగా రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని అన్నారు. ధాన్యం అమ్మే సమయంలో రైతులు సమర్పించిన బ్యాంకు ఖాతాల్లో బోనస్ డబ్బులు పడ్తాయని అన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, ఏ దశలోనూ రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట నేలకొండపల్లి ఎంపీడివో ఎర్రయ్య, తసీల్దార్ మాణిక్యరావు, ఎడీ సునీత, ఎఓ రాధా, ఎంపీఒ శివ, ఆర్ఐ నరేష్, రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి

## -సిపిఐ కార్యవర్గ సభ్యులు నరేంద్ర కుమార్

## -ప్రధాన రహదారిపై కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) - కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. ఈ సందర్భంగా సిపిఐ కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన 11ఏళ్లలో ప్రజలకు నిత్యావసర వస్తువులు, వంటగ్యాస్ ధరలను విపరీతంగా పెంచుతుందని కేంద్ర ప్రభుత్వానికి దేశ ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. నరేంద్ర మోడీ ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటినుంచి నిరుపేదల కష్టాన్ని ఆదానీ, అంబానీ ల కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతున్నారని విమర్శించారు. నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన తర్వాత ఇప్పటివరకు గ్యాస్ ధరలు 225 శాతం పెంచి మహి ళలను మళ్లీ కట్టెల పొయ్యి వైపు వెళ్లే విధంగా చేస్తున్నాడని పేర్కొన్నారు. పెంచిన ధరలతో పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కె నాగుల్ మీరా,సిపిఐ నాయకులు యల్లంకి మధు,వల మల్ల సామేలు,ఎస్కె చాంద్ పాషా,నిమ్మటూరి లచ్చయ్య, పత్తిపాటి మహేష్,షేక్ బుడెన్ పాషా,శివ గార్లపాటి,రమణయ్య,చీమకుర్తి సంతోష్,నరేష్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పరిమితికి మించి వైద్యం చేస్తే చర్యలు

## -గ్రామీణ వైద్యశాలను సీజ్ చేసిన డిస్ట్రిక్ట్ ఎన్సిడిపిఓ మధువరన్



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) మండల కేంద్రంలోని పాపకొల్లు గ్రామంలో గురువారం గ్రామీణ వైద్యుడు( ఆర్ఎంపి క్లినిక్)నడుపుతున్న వైద్యశాలను డిస్ట్రిక్ ఎన్సిడి పిఓ డాక్టర్ మధువరన్ ఆకస్మిక తనిఖీ చేసారు .వైద్యశాలలో పరిమితికి మించి వైద్యం చేస్తున్నా రని,ఉపయోగించిన మందులు, సిరంజులు, ప్రిస్క్రిప్షన్ స్లిప్ లను పరిశీలించి సీజ్ చేసారు.డాక్టర్ మధువరన్ మాట్లాడుతూ జిల్లా వైద్యాధికారి భాస్కర్ నాయక్ ఆదేశాల మేరకు ప్రైవేట్ క్లినిక్ ను తనిఖీ చేసామని, గ్రామీణ వైద్యుడు పుసాల శ్రీనివాస చారి క్లినిక్ లో ప్రభుత్వ నిబంధనలో పాటించడం లేదని,మోతాదుకు మించి వైద్యం చేస్తున్నారని గుర్తించి వైద్యశాలలు సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వైద్య శాఖ ఉన్నతా ధికారుల ద్వారా నోటీస్ జారీ చేస్తామని పేర్కొ న్నారు. ప్రైవేట్ క్లినిక్ లు నిర్వహిస్తున్న గ్రామీణ వైద్యులు వైద్యశాలలో హైడోస్ యాంటి బయాటిక్స్, స్టెరాయిడ్స్,ఉపయోగించ వద్దని సూచించారు. మితిమీరిన వైద్యం చేస్తున్న ఆర్ఎంపి లపై కఠిన చర్యలు తీసుకుంటామని మధువరన్ హెచ్చరి ంచారు. ఈ కార్యక్రమంలో జూలూరు పాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ వెంకటేశ్వర్లు, సూపర్వైజర్ హరి పాల్గొన్నారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేయాలి...

## - బిఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం

## - ప్రతి గ్రామంలో జెండాను ఆవిష్కరించాలి....

## - లింగాల కమల్ రాజు



చింతకాని సూర్య మేజర్ న్యూస్:- ఈనెల 27వ తేదీన హనుమకొండ జిల్లా ఎలకతుర్తి గ్రామంలో జరగబోయే రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు సూచించారు. గురువారం లచ్చగూడెం గ్రామంలోని మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 15 నెలల కాలంలోనే ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందని, ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. కెసిఆర్ తోనే ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఈ రాష్ట్ర సుభిక్షంగా ఉండాలంటే మళ్లీ కేసీఆర్ రావాలని హితవు పలికారు. అనంతరం బహిరంగ సభ పోస్టర్ను ఆవిష్కరించి ప్రతి గ్రామం నుంచి వేలాదిగా తరలివచ్చి ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని సూచించారు . ఈ కార్యక్రమంలో మాజీ విత్తనాలు అభివృద్ధి సంస్థ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు , మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, మాజీ వైస్ ఎంపీపీ గురిజాల అనంతరావు, మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, మండల నాయకులు మంకెన రమేష్, కురుగుంట్ల రవీందర్ రెడ్డి,వేముల నరసయ్య, గడ్డం శ్రీను, పిన్నెల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచులు తిరుపతి కొండలరావు , చాట్ల సురేష్ నాయకులు డేవిడ్ భగవాన్, జావిద్ , శెట్టి మోహన్రావు, మదర్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సముదాయ ప్రధానోపాధ్యాయుడిగా వెంకటేశ్వరరావు..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆంగోత్ వెంకటేశ్వరావు కు ఉత్తమ సాముదాయ( కాంప్లెక్స్) ప్రధానోపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. ఆయనకు గురువారం పాఠశాలలో మండల విద్యా వనరుల శాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ జిల్లా జిల్లాస్థాయిలో విద్యాశాఖ నుండి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడిగా ఆంగోత్ వెంకటేశ్వరావు ఎంపికయ్యారని ఆయనకు గత నెలలో బాలమేళా కార్యక్రమంలో కలెక్టర్ చేతుల మీదగా ప్రశంసా పత్రం అందుకోవాల్సి ఉండగా, అనారోగ్య కారణం చేత ఎంఈఓ కు అందజేశారన్నారు. అన్నపురెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ పరిధిలో ఉత్తమ పనితనం కనబరిచినందుకు ఎంపికయ్యారన్నారు. ఆయనను ఎంఈఓ తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఐఎన్ టిఎస్ఓ ఒలింపియాడ్ ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)- పట్టణపరిధిలో భజన మందిర్ రోడ్ లోని శ్రీ చైతన్య పాఠశాల విద్యా ర్థులు ఐఎన్ టిఎస్ఓ ఫలితాలలో చక్కటి ప్రతిభ కనబర్చి స్టేట్ లెవెల్ ప్రైజ్ గెలుచుకున్నారు. జనవరి నెలలో జరిగిన రెండవ లెవెల్ పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థులలో 145 మంది విద్యార్థులు బంగారు పతకాలు, ప్రశంస పత్రాలు గెలుచుకున్నారు. 5వ తరగతికి చెందిన డి. తనుష్ గ్రాండ్ ప్రైజ్ లాప్టాప్ గెలుచుకోగా, 8వ తరగతికి చెందిన పి. రుద్విక మొదటి బహుమతిగా టాబ్ గెలుగుకుంది .బహుమతులను కొత్తగూడెం మ ండల ఎంఇఓ ప్రభుదయాళ్ విద్యార్థులను అభినందించి బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా పాటశాల యాజమాన్యం విజేతలకు అభినందనలు తెలిపారు. ఈ సంద ర్భంగా పాఠశాల ఏ.జీ.యం జయప్రకాష్ విజేతలను ఉదేశించి ప్రసం గిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వీ.యస్ న్ మూర్తి,కోఆర్డినేటర్ వెంకట్, మాధవి, డీన్ శ్రీ రామకృష్ణ, సి- ఇంచార్జ్ హరికృష్ణ, ఇంచార్జ్ స్రవంతి, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గావ్ చలో బస్తీచలో



వైరాసూర్యమేజర్ న్యూస్::- భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు శ్రీ కిషన్ రెడ్డి పిలుపుమేరకు ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీ నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా గావ్ చలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా వైరా టౌన్ నందు మండల బిజెపి క్రియాశీల సభ్యుల సదస్సు ను నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బండారి నరేష్ పాల్గొని కార్యకర్తలకు సూచనలు సలహాలు ఇచ్చి దిశ నిర్దేశం చేసినారు అనంతరం 195వ బూతు నందు బిజెపి జెండా ఆవిష్కరణ చేయడం జరిగినది .ఈ కార్యక్రమంలో వైరా టౌన్ అధ్యక్షులు మనుబోలు వెంకటకృష్ణ, చింతనిపురామారావు, ఒర్సు శ్రీనివాస్ ,పల్లపాటి వెంకటేష్ యాదవ్ .చెరుకూరి కృష్ణారావు. అనిల్ మాదిలేని సత్యనారాయణ, ఉమేష్. తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే మన జీవితాలలో వెలుగులు

## – ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

చీకటిలో , దారిద్ర్యంలో , ఎలాంటి అభివృద్ధికి నోచుకోకుండా అణగారిన మన బ్రతుకులు విద్యతోనే బాగుపడతాయని , మన జీవితాలలో వెలుగులు నింపుతాయని ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ స్పష్టం చేశారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ హాలులో వీర నారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో మహనీయుల జయంతి మాసోత్సవాల ను పురస్కరించుకొని మహిళలు విద్య , చట్టాలు ‌ పరిష్కార మార్గాలు అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.



స్వాతంత్రం సిద్ధించి అనేక దశాబ్దాలు గడిచిన దళిత వర్గాలు అంటే సమాజంలో చిన్న చూపు , వివక్షత ఇంకా సమస్య పోలేదని ఫాదర్ ప్రవీణ్ కుమార్ హత్య ఇందుకు నిదర్శనంగా నిలుస్తుంది అన్నారు. దేశంలో బహుజనులైన వారు పాలకులుగా ఉండాల్సి ఉండగా కేవలం కొద్ది శాతం మంది మాత్రమే పాలించడం వెనుక విద్య ముఖ్య కారణంగా అభివర్ణించారు. దేశానికి స్వాతంత్ర రాకముందు దేశంలోని బడుగు బలహీన అణగారిన వర్గాల దీనస్థితి లో మార్పులు తీసుకుని వచ్చేందుకు మహాత్మ జ్యోతిబా పూలే చేసిన కృషి , రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో మనకు పొందుపరిచిన హక్కులు వల్లనే నేడు మనం ఈమాత్రమైన జీవితాలను అనుభవిస్తున్నామన్నారు. గుడిసె కూడా లేని కేవలం పశువుల పాకలో తాను తన తల్లిదండ్రులు జీవించిన ఆనాటి పరిస్థితులను వివరిస్తూ పూలే , అంబేద్కర్ తమ జీవితాలను త్యాగం చేసి తమలాంటి వారిని ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా తీర్చిదిద్దిన విషయాన్ని గుర్తు చేశారు. ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం చేసిన అనేక చట్టాలు , నిర్మించిన పాఠశాలలు, ఏర్పాటుచేసిన హాస్టళ్ళు , పూలే ,అంబేద్కర్ లా ఉద్యమాలు తనలాంటి వాడిని దేశ విదేశాలలో పాఠాలు ,ప్రసంగాలు చేసే స్థాయికి తీసుకెళ్లాయన్నారు. కాబట్టి విద్య అవశ్యకతను గుర్తించి, తమ పిల్లలను మాత్రమే కాకుండా తాము కూడా చదువుకొని సమాజం, రాజ్యాంగం గురించి అవగాహన చేసుకోవాలని పిలుపునిచ్చారు. రానున్న రోజులలో మీరు బాగుపడటమే కాకుండా సమాజాన్ని కూడా బాగు చేసే ప్రయత్నాలను ఇప్పటినుండే ప్రారంభించాలని సూచించారు. ఎస్బిఐటి విద్యా సస్థల డైరెక్టర్ ధాత్రి మాట్లాడుతూ పూలే వంటి మహనీయుల జీవిత చరిత్రలను విస్తృత పర్చాలని సూచిస్తూ పూలే ,అంబేద్కర్ వంటి వారి కృషితోనే ప్రస్తుతం తాను ఈ స్టేజి పై నిలబడి మాట్లాడుతున్నానని తెలిపారు. ఆదివాసి మహిళ పారిశ్రామికవేత్త బిఎన్ .రత్న మాట్లాడుతూ విద్య తోపాటు మహిళలకు స్వావలంబన ముఖ్య మైన అవసరమన్నారు. కాబట్టి మహిళలు ..ఓ మహిళ మేలుకో , దేశాన్ని ఏలుకో అనే మాటను మర్చిపోకూడదన్నారు. ప్రముఖ సామాజిక కార్యకర్త శ్రీకళ మాట్లాడుతూ మహనీయుల జయంతి ఉత్సవాలను ఒక అభ్యాసనగా మాత్రమే కాకుండా వారి ఆశయాలను ముందుకు తీసుకునే వెళ్లే విధంగా మనం కృషి చేయాలని పిలుపునిచ్చారు. లెక్చరర్ విజయ్ కుమారి మాట్లాడుతూ మన అణగారిన వర్గాల అభ్యున్నతికి సమాజంలోని వెళ్ళుని పోయిన రుగ్మతలను రూపుమాపే క్రమంలో తొలి సామాజిక ఇంజనీర్లుగా బుద్ధుడు, పూలే మొదటి వరుసలో ఉన్నారని , వారి ఆశలు , ఆశయాలకు అనుగుణంగా ఈనాటి నుండి మనం మన జీవితాలను అంకితం మొనర్చాలని సూచించారు. తొలుత మహనీయులు , వీరనారీమణుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాయకులు ఫక్రుద్దీన్ , కొమ్ము రమ , విజయ్ ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి. అనంతరం రాజ్యాంగ పీఠిక పై ప్రమాణం చేయించారు. వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార , సామాజిక ఉద్యమకారులు , గిరిజన నాయకులు సురేష్ నాయక్ , వీరన్న నాయక్ , మీగడ రామారావు , పగిడిపల్లి నాగేశ్వరరావు , నకిరీ కంటి సంజీవరావు ,రవీందర్ నాయక్ , శివ , రమేష్ ,మేఘన, సుజాత ,రమణి, అఖిల్, నాగలక్ష్మి, జగదీష్ ,మురళి ,సత్యనారాయణ ,సమితి నాయకులు త్రివేణి , జ్యోతి , విజయ, సుశీల, కవిత, రమా , కల్పన చందు,లక్ష్మి ,నాగేంద్ర ,ఝాన్సీ ,ప్రమీల ,పూజ శ్రీ ,సుభద్ర, భవాని ,ఉషా, లలిత, సునీత, శ్రీదేవి ,స్వాతి, చంద్ర శ్రీ , తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన అదనపు కలెక్టర్ శ్రీజ

కొణిజర్ల సూర్య



(మేజర్ న్యూస్)

అదనపు కలెక్టర్ శ్రీజ గురువారం మండలలో పర్య టన చేసారు. అమ్మపాలెం, కొణిజర్ల రెవిన్యూ పరిధిలో వ్యవసాయ భూములకు వెళ్ళే నక్ష దారిని వెంచర్ యాజమానులు ఆక్రమణ చేసారని రైతులకు ఇబ్బ oదులు పెడుతున్నట్లు లోకాయుక్త లో పిర్యాదు మేరకు దారి స్థలాన్ని రెవిన్యూ అధికారులతో కలిసి శ్రీజ పరిశీలించారు.పరిసర ప్రాంతాలకు వెళ్ళే రైతులను దారి యొక్క ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిన్నగోపతి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు,నర్సరీ లో పెంచుతున్న మొక్కలను పరిశీలించి గ్రామ పంచాయితీ కార్యదర్శి జ్యోతి కి పలుసూచనలు చేసారు.లింగగూడెం పరిధిలో వున్న ట్రిబల్ వెల్ఫేర్ పాఠశాలను సందర్శించి మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు.అమే వెంట ఎంపీడీఓ రోజా రాణి,శిల్ప, ఎంపిఓ దు%శీ%గ్రోతు.రాజేశ్వరి, సర్వేర్ తిరుమలరావు,ఈ సి సునీల్ ,రెవిన్యూ సిబ్బంది,పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# కొండ కొడిమలో పోషణ పక్షం పై అవగాహన

వైరాసూర్యమేజర్ న్యూస్‌:



వైరాఐసిడిఎస్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కొండ కొడిమ గ్రామంలో పోషణ పక్షం కార్యక్రమం పై గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ షేక్ బీజాన్బి మాట్లాడుతూ ఏప్రిల్ 8 నుండి 22 వరకు పోషణ పక్షంలో భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా గురువారం స్థానిక గ్రామ అంగన్వాడి టీచర్ చావా సునీత ఆధ్వర్యంలో గర్భిణీలు బాలింతలు చిన్నారులు ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్నారు.వారు తీసుకోవలసిన ఆహారంపై సూచనలు ఇచ్చారు. గర్భం దాల్చిన మహిళలకు డెలివరీ వరకు ఆరోగ్యం పట్ల సిబ్బంది శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. తల్లి పౌష్టికాహారం తీసుకుంటూనే శిశువులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని,ఆహారాన్ని ఎక్కువ పరిమాణంలో తీసుకోవాలని తెలిపారు.అనంతరం అంగన్వాడి కేంద్రంలో ఉన్న చిన్నారులకు శుభ్రత పరిశుభ్రత పై అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో గర్భిణీలు బాలింతలు చిన్నారులు పాల్గొన్నారు.

# రజబ్ అలీ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు ..యర్రా బాబు

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)




రజబ్ అలీ స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు పేర్కొన్నారు. మండలం కేంద్రంలో గల సిపిఐ కార్యాలయంలో రజబ్ అలీ 29వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.ముందుగా పార్టీ కార్యకర్తలతో కలిసి ఆయన రాజీబ్ ఆలీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం గోద్దుగర్ల శ్రీను అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన యర్రా బాబు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధులు నిస్వార్థ ప్రజా సేవకులు సుదీర్ఘ కాలం శాసనసభ్యులుగా పనిచేసిన మహనేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కామ్రేడ్ రజబ్ అలీ అని కొనియాడారు. నాడు నిజాం కు వ్యతిరేకంగా భూమికోసం భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఎన్నో అక్రమ కేసులను ఆయనపై బనాయించి జైల్లో వేశారని అనేక సంవత్సరాలు జైలు జీవితం గడిపారన్నారు.గిరిజనులకు పోడుభూమి పోరాటంలో ప్రత్యక్షంగా నాయకత్వం వహించి పేదల పక్షాన నిలబడ్డారన్నారు.నాడు సుజాతనగర్ నియోజకవర్గం నుంచి ఓటుమెరిగిన నేతగా నిలిచారని వారి పోరాట స్ఫూర్తితోనే తీసుకొని నేటి తరం యువత విద్యార్థుల ఉద్యమించాలన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తుండు సోమయ్య కొమ్మినేని వెంకయ్య చింతల ఆదిరెడ్డి దొడ్డపనేని వెంకటేశ్వర్లు కొల్లి లక్ష్మయ్య షేక్ సైదులు ఎండి షారా తదితరులు పాల్గొన్నారు..

# మతిస్థిమితం లేని వ్యక్తిని అన్నం సేవ ఫౌండేషన్‌కు తరలించిన అన్నం శ్రీనివాస్



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

ఖమ్మం కలెక్టర్ ఆఫీస్ మెయిన్ గేట్ ముందు ఉన్నటువంటి బస్ స్టాప్ లో నడవలేని మతిస్థిమితం లేని 45 ఏళ్ల మగ వ్యక్తి కొన్ని రోజులుగా బస్ స్టాప్ లో ఉంటున్నాడని ప్రజలు డీ డబ్బ్యూ వారికి సమాచారం ఇవ్వగా డి డబ్ల్యు ఓ రాంగోపాల్ రెడ్డి ఆదేశం మేరకు బి డబ్ల్యు పనిచేస్తున్న ఎఫ్ఆర్ఓ సునీల్ సమాచారం మేరకు అన్నం ఫౌండేషన్ వారు అనాధ వద్దకు చేరుకొని వద్దకు చేరుకొని బి డబ్ల్యు ఓ సిబ్బంది అయినా ఎఫ్ ఆర్ వో సునీల్ ఆడమ్ సమక్షంలో అనాథ దివ్యాంగుడిని అన్నం ఫౌండేషన్ కి తరలించటము జరిగినది ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# స్టేజీ పినపాక లో పోషణ పక్షం పై అవగాహన

వైరాసూర్యమేజర్ న్యూస్‌:–



వైరా:– ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని స్టేజీ పినపాక గ్రామంలో పోషణ పక్షం కార్యక్రమం పై గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సరిత మాట్లాడుతూ ఏప్రిల్ 8 నుండి 22 వరకు పోషణ పక్షంలో భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా గురువారం స్థానిక గ్రామ అంగన్వాడి టీచర్ ఎస్ కళావతి ఆధ్వర్యంలో గర్భిణీలు బాలింతలు చిన్నారులు ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్నారు.వారు తీసుకోవలసిన ఆహారంపై సూచనలు ఇచ్చారు.గర్భం దాల్చిన మహిళలకు డెలివరీ వరకు ఆరోగ్యం పట్ల సిబ్బంది శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. తల్లి పౌష్టికాహారం తీసుకుంటూనే శిశువులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని,ఆహారాన్ని ఎక్కువ పరిమాణంలో తీసుకోవాలని తెలిపారు.అనంతరం అంగన్వాడి కేంద్రంలో ఉన్న చిన్నారులకు శుభ్రత పరిశుభ్రత పై అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పార్వతి,మండల పరిషత్ పాఠశాల హెచ్ఎం జగపతిరావు,గ్రామ దీపిక నిర్మల,ఆశ వర్కర్ అలివేలు మంగ,గర్భిణీలు బాలింతలు చిన్నారులు పాల్గొన్నారు.

## కార్మికులు ఉపాధితో పాటు కుటుంబ భద్రత పై దృష్టి పెట్టాలి...

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-ఖమ్మం బీకె బజార్ లోని టూ వీలర్స్ మెకానిక్ షాప్ లను సందర్శించి మెకానిక్ అసోసియేషన్ బాధ్యులతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్...**




టూ వీలర్స్ మెకానిక్ ల సమస్యలను తెలుసుకుందుకు గురువారం నేరుగా బీకే బజార్ లోని షాపులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. మెకానిక్ యూనియన్ సభ్యులతో కలెక్టర్ మాట్లాడారు. కాల్వొడ్డు లోని తీగల వంతెన నిర్మాణంతో కొన్ని టూ వీలర్ మెకానిక్ షాపులు పోతున్నాయని ప్రత్యామ్నాయంగా వారికి అక్కడే ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణం లో నిరుపయోగంగా ఉన్న షాపులను కేటాయించాలని కోరారు. షాపు అభివృద్ధి కోసం బ్యాంకులు లోన్ ఇవ్వడం లేదని వారు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మీరు వృతి పనిలో శ్రమ చేస్తున్నందన మీతోపాటు కుటుంబాల భద్రతకు భీమా కల్పించుకోవాలని సూచించారు. రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులు నమోదు చేసుకోవాలని అర్హత కలిగి వారికి లోన్ అందేలాగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. మెకానిక్ ల భద్రత, కుటుంబ సంక్షేమం కొరకు ప్రత్యేక యోచన చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. కలెక్టర్ పిల్లల చదువులు, కుటుంబ పరిస్థితిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఖమ్మం టూ వీలర్స్ మెకానిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి. కొండల్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ అన్వర్, ప్రధాన కార్యదర్శి ఎల్. మురళి తదితరులు ఉన్నారు.

## కేంద్రం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



కేంద్రం పెంచిన గ్యాస్ బండ ధరలను తగ్గించాలని సీపీఐ పాలేరు డివిజన్ నాయకులు కాశిబోయిన అయోధ్య డిమాండ్ చేశారు. గ్యాస్ ధరలను నిరసిస్తూ గురువారం గ్యాస్ బండలతో మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదలకు అత్యవసరంగా మారిన గ్యాస్ ధర ను పెంచటం సిగ్గు చేటు అన్నారు. కార్పొరేట్ సంస్థలకు రాయితీలు అందించి పేదల పై మాత్రం భారం మోపుతున్నారని మండిపడ్డారు. పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించకుంటే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లపు వీరభద్రం,వీరయ్య, పి. వెంకన్న, యల్లయ్య. కె. భద్రమ్మ. వి. ఆనూష తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం గురించి అవగాహనా సదస్సు

**ఖమ్మం (సూర్య రూరల్ ):**



పాలేరు నియోజకవర్గ పరిధిలో రాజీవ్ యువ వికాసం పథకం గురించి ముస్లిం క్రైస్తవ మత పెద్దలు, నాయకులతో అవగాహనా కార్యక్రమం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం, ఖమ్మం రూరల్,జలగం నగర్ నందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆన్లైన్ చేసుకునే విధానం, రేషన్ కార్డు ఉన్నవాళ్ళకి ఆదాయం సర్టిఫికెట్ అవసరం లేదు అని, ఆన్లైన్ అయినా వారు ఆన్లైన్ కానీవారు మ్యానువల్ అప్లికేషన్స్ మండల మునిసిపల్ కార్యాలయంలాల్లో ఏప్రిల్ 14 లోపు అందచేయాలనీ ఇతర వివరముల కొరకు మైనారిటీ కార్యాలయలను సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి పురందర్, ఎంపీడీఓ, ఎంపీవో, ముస్లిం, క్రిస్టియన్ మత పెద్దలు, నాయకులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలి

**-అంబేద్కర్ ఆశ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**

**-అంబేద్కర్ విగ్రహాన్ని బహుకరించిన డాక్టర్ కొరిపల్లి పల్లి శ్రీనివాస్**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ కె వి వి వి కొరిపల్లి వెంకయ్య - వెంకటమ్మ వేదసంహిత ట్రస్టు ద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం జుజ్జుల్ రావు పేట గ్రామానికి అందజేశారు . డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ (కె వి వి వి ట్రస్ట్ చైర్మన్) తల్లిదండ్రులు కూతురు జ్ఞాపకార్థంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గ్రామస్తులకు ఇచ్చినట్లు తెలిపారు .మహానుభావుల జయంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం సేవే మార్గంగా సేవ లక్ష్య వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తూ వారి నీ ఆదర్శంగా తీసుకొని ఎందుకు సాగుతాననీ తెలిపారు ప్రతి కుటుంబంలో తల్లిదండ్రులు పిల్లలను చదివించాలని సూచించారు . ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పడిశాల వెంకన్న , దాట్ల సతీష్ , కిన్నెర వెంకన్న , రవి , లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు . ట్రస్టు ద్వారా మా గ్రామానికి విగ్రహాన్ని వితరణ చేసిన డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు.

# జై బాపు జై భీమ్, జై సంవిధాన్ ఆశయాలకు తగ్గట్టుగానే ప్రభుత్వం కట్టుబడి వుంది

**- మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు**

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**




జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ఆశయాలకు తగ్గట్టుగానే ప్రభుత్వం కట్టుబడి ఉందని మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోట్ల నాగేశ్వరరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని చిరునోముల గ్రామంలో మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ ర్యాలీని నిర్వహించారు. ర్యాలీలో భాగంగా ఆ పార్టీ నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42% రిజర్వేషన్ అంశంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని కోరారు. రాజ్యాంగ పరిరక్షణ కోసమే ఈ ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టామని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేసి మతాల మధ్య చిచ్చు పెడుతూ విభజించి పాలిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు డిసిసి కార్యదర్శి బంధం నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, కాంగ్రెస్ యువ నేత బీపీ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నిమ్మ తోట జనప్రియ కుమార్, మండల కాంగ్రెస్ నాయకులు మోదుగు సుధీర్ బాబు, చేబ్రోలు వెంకటేశ్వరరావు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, పాసంగులపాటి కోటేశ్వరరావు, భూక్య భద్రునాయక్, అనుమోలు వెంకటేష్, చొప్పకట్లపాలెం మాజీ సర్పంచ్ ఎర్రం శెట్టి సుబ్బారావు, బోనకల్, చిరునోముల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరీదు శ్రీను, గూడా నరసయ్య శాస్త్రి పల్లిపాటి తిరుపతిరావు, బీరెల్లి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలలో కాంటాలు శర వేగంగా చేపట్టాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిలాఖాన్**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**




ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కాంటాలు శర వేగంగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజిమ్మిలాఖాన్ అధికారులను ఆదేశించారు. మండలంలో గురువారం పర్యటించారు. అనంతరం మామిడి తోటలో రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంటాలను మరింత వేగం పెంచుతామని పేర్కొన్నారు. కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. కేంద్రాలకు సరిపడ గన్నీ సంచులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రైతులకు నష్టం, కష్టం జరగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. మిల్లర్లు తరుగు తీస్తే సహించమని హెచ్చరించారు. రైతులు ధాన్యం కేంద్రాలకు తీసుకొచ్చిన 24 గంటలలో కాంటాలు వేయటం... ఆపై రవాణా ను కూడ యుద్ధ ప్రతిపాదికన చేపట్టేందుకు తగిన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మిల్లర్లు ఇబ్బంది పెడితే అమ్మకు సమాచారం ఇవ్వాలని... లేని పక్షంలో నేరుగా వచ్చి కలిసి ఫిర్యాదు చేయవచ్చునని అన్నారు. రైతులు జలాలను ఆశ్రయించి నష్టపోకూడదని అన్నారు. కేంద్రాలను సద్వినియోగం చేసుకొని బోనసులు పొందాలని సూచించారు. తమకు చెందిన పట్టాదారు భూమిని అసలు భూమిలేని ఎన్ఆర్‌పి కి ఖాతాలోకి ఎక్కించారని నేలకొండపల్లికి చెందిన పిట్టల వెంకన్న ఫిర్యాదు చేశారు. జాతీయ రహదారికి భూములు ఇచ్చిన రైతుల పంట కాలవల వద్ద బుర్రలు వేయకుండా అడ్డుకుంటున్నారని రైతు భాజ నాగేశ్వరరావు ఫిర్యాదు చేశారు. వీటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఫుట్ పాత్తుల వద్ద దుకాణాలు ఏర్పాటు చేసిన వారికి నోటీస్ లు ఇచ్చి...మారకపోతే జరిమానాలు వేయాలని అధికారులను అదేచి%శీ%చ్చారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కర్కెట్ కమీటి చెర్మన్ వెన్నపూసల సీతరాములు, ఎ డి ఎ. బి. సరిత,ఎం ర్ ఒ మాణిక్ రావు, ఎంపీడీఓ. యం. యర్రయ్య, ఎ ఓ. యం. రాధ, మండల పంచాయితీ అధికారి. శివ,సొసైటీ చెర్మన్ అన%శీ%తు. కాశయ్య,సొసైటీ సి ఈ ఓ. ఎ. నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు నేరుగా వినియోగదారులకు మామిడి కాయలు అమ్ముకునేలా చర్యలు ...

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-మధ్యవర్తులు, దళారులకు వ్యాపార ప్రాంగణంలో అవకాశం ఇవ్వకూడదు

-అర్గానిక్ మామిడి కాయలు అమ్మే రైతులకు, కొనుగోలుదారుడికి లాభం వచ్చే విధంగా చర్యలు

-మామిడి సీజన్ రోటరీనగర్ వ్యాపార ప్రాగణంలో మార్కెట్ మార్కెట్ ఏర్పాటు ను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మామిడి సీజన్ కోసం రైతులు తాము పండించిన నాణ్యమైన ఆర్గానిక్ మామడి కాయలను నేరుగా రైతు మార్కెట్ లో అమ్ముకునేందుకు వీలుగా చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, స్దానిక రోటరీనగర్ వ్యాపార ప్రాగణం పరిశీలించారు. మామిడి సీజన్ కోసం తాత్కాలిక మామిడి మార్కెట్ ఏర్పాటు కు అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న మార్కెట్ ను ఆర్గానిక్ మామిడి పండ్లు విక్రయం కోసం ప్లాట్ ఫాంకు, మార్కెట్ కు ప్లెయింటింగ్ వేసి వారం రోజులోపు అందుబాటులోకి వచ్చే విధంగా పనులు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మామిడి కాయలు పండించే రైతులు సొంతంగా నేరుగా అమ్ముకునేందుకు సౌకర్యంగా ఉండాలని తాత్కాలికంగా ఆర్గానిక్ మామిడి మార్కెట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు .మార్కెట్ లో పంట పండించే రైతులకు మాత్రమే స్థానం ఇవ్వాలని, దళారులకు, మధ్యవర్తులకు ఎట్టి పరిస్థితిలో అవకాశం ఇవ్వకూడదని, ఖమ్మం జిల్లా చుట్టుపక్కల ఉన్న రైతులు నేరుగా వచ్చి అమ్ముకోవాలని, అప్పుడు రైతులకు ఆదాయం మిగలడంతో పాటు స్థానిక ప్రజలకు తాజా పండ్లు అందుబాటులోకి వస్తాయని అన్నారు. రైతులు ఏ పంటలు పండించాలి, ఎలా



పండించాలి అనే అంశాలపై దృష్టి సారించి లాభసాటి సాగు గురించి ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. మధ్యవర్తులను నివారిస్తూ రైతులకు అధిక లాభం లభించేలా మార్కెట్ లను ఏర్పాటు చేస్తున్నామని, ఈ రైతు బజార్ వద్ద రైతులు నుంచి నేరుగా వినియోగదారులు తాజా నాణ్యమైన పండ్లు కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా హార్టికల్చర్ అధికారి మధుసూదన్, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జ్యోతి, జిల్లా సహకార అధికారి గంగాధర్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, అధికారులు, పాల్గొన్నారు.

## ప్రారంభమైన అంకమ్మ తల్లి తిరుణాల

-తొలిరోజు గౌరీ వ్రతం పూజలో పాల్గొన్న మహిళలు



**కల్లూరు ఏప్రిల్ 10( సూర్య న్యూస్)**
మండల పరిధి కప్పలబంధం గ్రామంలో అంకమ్మ తల్లి తిరుణాల(జాతర) గురువారం ప్రారంభమైంది. ఈ తిరుణాల ఐదు రోజులు జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. తొలి రోజు జరిగిన గౌరీ వ్రతంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వెల్లువిరిస్తున్న మానవత్వం...

- రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థి

- శస్త్ర చికిత్సకు లక్షల్లో ఖర్చు,- స్పందిస్తున్న మానవతావాదులు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పేద విద్యార్థి కీ వైద్య ఖర్చులకు దాతల ద్వారా విరాళాలు సేకరించి విద్యార్థి కుటుంబాన్ని ఆదుకునే ప్రయత్నం చేసి మానవత్వం చాటుకున్నారు. జడ్పీహెచ్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్న చౌడారం గ్రామానికి చెందిన సడియం వంశి అనే విద్యార్థి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. స్కూల్ ముగించుకొని సైకిల్ పై ఇంటికి వెళుతుండగా జాతీయ రహదారిపై లారీ ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలతో హైదరాబాదు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. గాయపడిన విద్యార్థి తల్లిదండ్రులు నిరుపేదలు కావడంతో ఆర్థిక పరిస్థితిని వివరిస్తూ ఎంఈఓ సత్యనారాయణ సోషల్ మీడియాలో, వాట్సప్ గ్రూపులలో ఆదుకోవాలని పోస్టులు పెట్టారు. మండలలోని పాఠశాలల ఉపాధ్యాయులు రూ. 1లక్షలు సేకరించి బాధితుడి తల్లిదండ్రులకు అందజేశారు. వియ్యం బంజర్ గ్రామానికి చెందిన గౌడ సంఘం అధ్యక్షులు వంగా చంద్రశేఖర్ చికిత్స పొందుతున్న బాధితుడి తల్లిదండ్రుల ఆర్థిక దీన పరిస్థితికి చెలించి వాట్సప్ గ్రూపుల ద్వారా, తన స్నేహితులు, బంధువులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు, మానవతావాదులు స్పందించి విరాళాలుగా సేకరించిన రూ. 1,02,303 లు, ఉపాధ్యాయుల ద్వారా మరో రూ. 27 వేలు సేకరించిన మొత్తాన్ని ఎంఈఓ సత్యనారాయణ ద్వారా విద్యార్థి తల్లిదండ్రులకు అందజేశారు. మాటల్లో కాకుండా మానవత్వాన్ని చేతల్లో చూపి తమ విద్యార్థిని కాపాడేందుకు ప్రయత్నిస్తు విరాళాలుగా అందజేస్తున్న ప్రతి ఒక్క దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలా స్పందించి కొందరైన మానవత్వం చూపిస్తే కొందరు జీవితాలు మరలా చిగురిస్తాయి. వంశీ పరిస్థితికి స్పందించిన దాతలు, మానవతావాదులు దానిని నిరూపించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన సడియం వంశీ విద్యార్థి ఈ ప్రమాదంతో నిరుపేద కుటుంబం మరింత కష్టాల్లో కూరుకుపోయి దిక్కుతోచని స్థితిలో ఆ కుటుంబం విలవిలలాడుతుంది. విరాళాలు సేకరించి వంశీని, వంశి కుటుంబాన్ని మానవతావాదులు స్వచ్ఛంద సంస్థలు స్పందించి ఆదుకోవడం మానవత్వం మిగిలే ఉందని అనడానికి నిదర్శనం. మానవత్వం, మంచితనం ఉన్న ప్రతి ఒక్కరూ స్పందించి లక్షల్లో ఖర్చు అయ్యే సడియం వంశీ వైద్యానికి తమవంతుగా ఆర్థిక సహాయం అందించాలని మానవతావాదులు, ఉపాధ్యాయులు, చౌడవరం గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు కన్నీటితో వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో వంగా చంద్రశేఖర్, ఎంఈఓ సత్యనారాయణ, చలమాల విఠల్రావు, కాటినేని శ్రీనివాసరావు, వంగ ఉదయ్ కుమార్, తడికి మల్ల చిరంజీవి, చిట్టి మొదు కృష్ణయ్య, ఉపాధ్యాయులు వివి రామారావు, వంగ రామారావు, వనమా రామారావు, వందనం, కే ఎస్ ఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆదరణ సేవ ఫౌండేషన్‌కి ఆర్థిక సహాయం



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ కిసాయి బాలాజీ ఫైర్ వర్క్స్ అధినేత దోసపాటి విజయ్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికీ నిత్యవసర సరుకులు, కూరగాయలు మరియు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి దోసపాటి విజయ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా 'చిట్టోజి'

-ఫోటో, వీడియో గ్రాఫర్స్ వృత్తిలో రాణించాలి

- తహశీల్దార్ పున్నం చందర్, ఎస్సై మధుబాబు





**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**
బోనకల్ మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా చిట్టోజి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మండల కేంద్రమైన బోనకల్ లోని ముత్యాలమ్మ తల్లి దేవాలయ ఆవర ణలో మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం, డైరీ ఆవి ష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎస్ఐ మధుబాబు, ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మారగాని వెంకట్, జిల్లా గౌరవ అధ్యక్షులు దేవర నాగరాజులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అణుగుణంగా ఫొటో, వీడియోగ్రాఫర్లు అత్యాధునిక టెక్నాలజీ అందిపుచ్చుకొని రాణించాలన్నారు. మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. మండల ఫోటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిగా సారిక చైతన్య, కోశాధికారిగా కొంగల తిరుపతిరావు లతో పాటు పలువురిని మండల కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు చిట్టోజి శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలో ఉన్న ఫోటో వీడియో గ్రాఫర్లకు అందుబాటులో ఉంటూ వారి యొక్క సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. తమన్న నూతన అధ్యక్షులుగా ఎన్నుకున్న ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పిన్నం కనకారావు, తిరుపతిరావు, రఘు,పల్లా శ్రీనివాసరావు, మామిళ్ళ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తుళ్లూరు కోటేశ్వరావు జన్మదిన వేడుకలు



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:-**
మండల పరిధిలోని జమలాపురం గ్రామానికి చెందిన కెఎన్ఆర్ గ్రానైట్స్ అధినేత, వకుళమాత నిర్మాణ దాత తుళ్లూరు కోటేశ్వర జన్మదిన వేడుకలను గురువారం వకుళ మాత స్టేడియం వద్ద గ్రామ పెద్దలు, గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఎన్నో దైవ,సేవా కార్యక్రమాలు చేపట్టాలని, మంచి స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్వి. నారాయణరెడ్డి, గొల్లపూడి వెంకటేశ్వరరావు, బోబ్బా కృష్ణ ప్రసాద్, ఉప్పల శ్రీనివాస్ శర్మ, పురుషోత్తం, నరసింహారావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ప్రభుత్వం పేదల ప్రభుత్వం....

**- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**-14 కోట్లతో రోడ్డు అభివృద్ధి పనులకు కార్యాచరణ రూపొందించాం**

**-56 మంది లబ్ధిదారులకు 18 లక్షల 68 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ**

**-తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేసిన మంత్రివర్యులు పొంగులేటి**



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

ఇందిరమ్మ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వం అని, పేదలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చిత్తశుద్ధితో అమలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.గురువారం మంత్రి తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేసారు. ఇస్లావత్ తండాలో 30 లక్షలతో, మేడిద పల్లిలో 20 లక్షలతో, తెట్టెలపాడులో 20 లక్షలతో, పిండిప్రోలులో 30 లక్షలతో, తిరుమలాయ పాలెంలో 30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డులను, 60.20 లక్షలతో నిర్మించిన సహకార సంఘం గోదాం, కార్యాలయ భవనాన్ని, పిండిప్రోలులో నాబార్డు వారి స్పెషల్ రీఫైనాన్స్ స్కీమ్ క్రింద 47.52 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం గోదాం, అగ్రి అవుట్ లెట్స్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. పాలేరు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో తాను నేడు మంత్రిగా ఉన్నానని, తాను కొత్తగూడెం వెళ్తాననే ప్రచారం అబద్ధమని స్పష్టం చేశారు. తిరుమలాయపాలెం మండలంలో 14 కోట్లతో గ్రామాలలో రోడ్లు మంజూరు చేశామని, గ్రామ పరిధిలో సిసి రోడ్ల విస్తరణకు చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామాలలో పెండింగ్ ఉన్న సిసి రోడ్లను పూర్తి చేయడంతో పాటు సుమారు 2 కోట్ల 74 లక్షలతో ఖమ్మం నుంచి వరంగల్ ఆర్ అండ్ బీ రోడ్డు తక్కెలపాడు వయా పిండిప్రోలు రోడ్డు కూడా మంజూరు అయిందని, త్వరలోనే ప్రారంభించి పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. తిరుమలాయపాలెం, పిండిప్రోలులో చెరో 300 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంలను, వీటికి అనుసంధానంగా ఉన్న షాపులను నేడు ప్రారంభించామని, దీని నిర్మాణానికి కృషి చేసిన అధ్యక్షులకు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



ఇందిరమ్మ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అందిస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇళ్లను విడతల వారీగా ప్రతి గ్రామంలో వేసవి కాలంలో ఇండ్లు నిర్మించుకునేలా మంజూరు పత్రాలు అందిస్తామని అన్నారు. మొదటి విడత లోనే రాష్ట్రంలో ప్రభుత్వం 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లను అందిస్తా మని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పేదలకు కార్పొరేట్ ఆసుపత్రులలో 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని అన్నారు. అర్హత గల వారందరికీ గతం కంటే అధికంగా సీఎం రిలీఫ్ ఫండ్ రాజకీయాలకు అతీతంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. గత సెప్టెంబర్ నెలలో వచ్చిన వరదల కారణంగా తిరుమలా యపాలెం, కూసుమంచి, ఖమ్మం రూరల్, నేలకొండపల్లి మండలాలు తీవ్రంగా నష్ట పోయాయని అన్నారు. నష్టపోయిన ప్రజలకు ప్రభుత్వం తరఫున, వ్యక్తిగతంగా పూర్తి స్థాయిలో సహాయ, సహకారాలు అందించామని అన్నారు. వరద భీభత్సం తో పూర్తిగా దెబ్బతిన్న రాకాసితండ ప్రజల కోరిక మేరకు ముఖ్యమంత్రితో చర్చించి నేడు 52 మంది పేద కుటుంబాలకు ఇంటి స్థలాలు అందిస్తున్నామని, వీరందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అవుతాయని అన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. 200 యూనిట్ల వరకు పేదలకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, రైతులకు 21 వేల కోట్ల రుణాల మాఫీ, గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన 8 వేల 200 కోట్ల రైతు బంధు నిధులు విడుదల చేశామని, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ కింద 56 మంది లబ్ధిదారులకు 18 లక్షల 68 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, జిల్లా సహకార అధికారి గంగాధర్, ఆర్ అండ్ బి ఎస్ ఇ యుగంధర్, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ఏడిఏ సరిత, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, మండల ఎంపిడివో సిలార్ సాహెబ్, ఇంచార్జ్ తహసీల్దార్ సుధీర్, పి ఆర్ జె ఈ ప్రపుల్ల కుమార్ ఏడి సరిత ఏవో నా రెడ్డి సీతారాంరెడ్డి ఏపీవో నరసింహారావు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ కన్వీనర్ చావా శివరామకృష్ణ కాంగ్రెస్ జిల్లా నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి మదనపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ బెల్లం రమేష్ పోలే పొంగు నరసింహారావు మిరియాల విక్రమ్ రెడ్డి వెన్నం సుధాకర్ రెడ్డి మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్ బోడ మంగీలాల్ నాయక్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నీరు లాజరస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీనివాస్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్ భూక్య పాండు సిమ్లా నాయక్ కట్కూరు శ్రీనివాస్ రెడ్డి ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం విక్రయాలు జరపాలి

**- విత్తన, ఎరువుల డీలర్లతో సమావేశంలో ఏడీఏ**

**- నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి,- కూసుమంచి ఏడీఏ సరిత, ఏవో వాణి**



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

పురుగుమందులు, విత్తనాల డీలర్లు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కూసుమంచి ఏడీఏ సరిత అన్నారు. గురువారం కూసుమంచి మండల కేంద్రంలోని రైతు వేదికలో పురుగుమందులు, ఎరువులు, విత్తన డీలర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకురాలు సరిత మాట్లాడుతూ పురుగుమందుల విత్తనాల డీలర్లు ప్రభుత్వ నిబంధన ప్రకారం విక్రయాలు జరపాలని, నిబంధనలు అతిక్రమిస్తే అట్టి డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రానున్న వానాకాలానికి రైతులకు కావాల్సిన నాణ్యమైన విత్తనాలను అందించాలని, ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయించినట్టు తెలిస్తే విత్తన చట్టం ప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. డీలర్లు ఎరువులు పీవోఎస్ మిషన్ ద్వారా మాత్రమే సరఫరా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కూసుమంచి మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి మాట్లాడుతూ విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల సంబంధించిన రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని లేనిపక్షంలో ఆ డీలర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి నెల విత్తన రిపోర్ట్, పురుగుమందుల రిపోర్ట్ ప్రతి నెల 5వ తేదీలోపు ఆన్లైన్లో పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు వంశీ, సౌమ్య, ప్రియాంక మండలంలోని ఎరువుల, పురుగుమందుల, విత్తన డీలర్లు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 13న ఆదివారం రోజు వైర లో జరుగు టియుసిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**




ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి సంఘటిత అ సంఘటిత రంగంలో పని చేస్తున్నటువంటి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాటాలు నిర్వహిస్తున్న టియుసిఐ తన జిల్లా ప్రధాన మహాసభలను వైరా పట్టణంలో ఏప్రిల్ 13న జరుగుతుంది. ఈ మహాసభలు జయప్రదం చేయాలని ఈరోజు ఖమ్మం నగరంలో పారిశ్రామిక వాడలో ప్రదర్శన నిర్వహించడం జరిగిన అనంతరం టి యు సి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చినంక కార్మికులకు నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తున్నారు పరిస్థితి ఉన్నది కార్మికులకు ఉపాధి కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైంది అని వారన్నారు జిల్లాలో గ్రానైట్ పరిశ్రమ దివాళి చేస్తున్న పరిస్థితి ఉన్నది గ్రానైట్ కార్మికులను ఆదుకోసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉన్నదని వారన్నారు ఈ జిల్లాలో అసంఘటితరంగాలు పనిచేస్తున్న కార్మికులు శ్రమ దోపిడి గురవుతున్న పరిస్థితి ఉన్నది కాంట్రాక్ట్ సిస్టం వల్ల కార్మికులు శ్రమ దోపిడికి గురవుతున్న పరిస్థితి కొనసాగుతున్నది అవుట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులను పర్మనెంట్ చేసి వేతనాలు పెంచాలని ఈ మహాసభలో విస్తృతంగా చర్చించి భవిష్యత్తు కార్మికుల హక్కులు కోసం ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని వారన్నారు ఈ ప్రదర్శన కార్యక్రమంలో టియుసిఐ నగర అధ్యక్ష కార్యదర్శులు ములకలపల్లి లక్ష్మీనారాయణ కే శ్రీనివాసులు నాయకులు ఎన్ శ్రీను వెంకన్న తిరుపతయ్య రమేష్ నన్నే శ్రీను పాక లింగయ్య ఎల్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన పాలకవర్గం

**-వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ చైర్మన్ గా ధారా రంగా**

**- ఎమ్మెల్యే సమక్షంలో ప్రమాణ స్వీకారం....**



**కల్లూరు ఏప్రిల్ 10 (సూర్య న్యూస్)**

కల్లూరు శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ నూతన పాలకవర్గం గురువారం సత్తుపల్లి ఎమ్మెల్యే ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ ,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ సమక్షంలో ఆలయ ఈవో ప్రమాణ స్వీకారం చేపించారు. ఆలయ కమిటీ డైరెక్టర్ లుగా బొప్పెన శ్రీనాథ్, బొడ్డు పిచ్చయ్య,కుంచాల వీరయ్య, రామకృష్ణ, తోట మణి, బయ్యారపు నరేంద్రబాబు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయ కమిటీ చైర్మన్, పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ధారా రంగ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ అవకాశాన్ని కల్పించిన సత్తుపల్లి ఎమ్మెల్యే గారికి రాష్ట్ర నాయకులు దయానంద్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆలయం అభివృద్ధి కొరకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజాదేవి ,ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్ళకుంట నరసింహారావు, నోటి కృష్ణారెడ్డి, యాస శ్రీకాంత్, బొల్లం ఉపేంద్ర, తోట సుబ్బారావు, ధరావత్ మోహన్ నాయక్, కాంగ్రెస్ కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం లబ్ధిదారుల ఇంట్లో భోజనం చేసిన కోనేరు



లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్)– మండలపరిధిలో ఇంద్ర నగర్ కాలనీలోని సన్న బియ్యం లబ్ధిదారుల ఇంట్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని) గురువారం భోజనం చేసారు. ఈ సందర్భంగా చిన్ని మాట్లాడుతూ పేదవాడు కడుపు నిండా అన్నం తినాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సన్నబియ్య కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులైన ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్న బియ్యం అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ క్రమంలో శ్రీనగర్ కాలనీలోని లబ్ధిదారులైన మైనార్టీ సోదరిమణులు ఎండి.సుల్తానా,షాహేన,సోఫియా,షాభా ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్లి సన్న బియ్యంతో భోజనం చేసినట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు సర్వీసు, 200 యూనిట్ల ఫ్రీ కరెంటు, రూ 500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నారని గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చటం,రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డు ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొల్లు పద్మ, లక్ష్మీదేవిపల్లి మండల నాయకులు ఐకే సత్యనారాయణ, బావ్ సింగ్, మాజీ ఉపసర్పంచ్ మహేష్, మాజీ కౌన్సిలర్ మసూద్, కొల్లు కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 15న పాషన్న స్మారక స్థూపావిష్కరణ సభను జయప్రదం చేయండి

కొండపల్లి శ్రీనివాస్



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– ఈనెల 15న మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేటలో జరుగు ఐఎఫ్ టియు జాతీయ ప్రధానకార్యదర్శి, టైల్స్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు అమరుడు ఎస్కే.ముక్తార్ పాషన్న స్మారక స్థూపావిష్కరణకు కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి కొండపల్లి శ్రీనివాస్,జిల్లా నాయకులు ఆదెర్ల అంజయ్య పిలుపునిచ్చారు. గురువారం ఇల్లందు సిహెచ్పిలో పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడారు.పాషన్న నిజాయితీగా కార్మిక వర్గ పక్షపాతిగా కార్మికుల హక్కుల సాధనకు,సమస్యల పరిష్కారం కోసం జీవితాంతం పోరాడారని అన్నారు.పాషన్న స్మారకార్థం మైబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేటలో కార్మికులు, ప్రజల సహకారాలతో 55 అడుగుల ఎత్తున స్మారక స్థూపాన్ని నిర్మించుకొని ఈనెల 15న ఆవిష్కరణ చేయడం జరుగుతున్నందున అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మహేందర్,శ్రీను, లక్ష్మణ్, సాయి, శివ పాల్గొన్నారు.

## ఐఎన్ టీఎస్ఈ పరీక్షల్లో చైతన్య స్కూల్ విద్యార్థుల విజయం



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) – పాల్వంచ పట్టణంలోని కాంట్రాక్ట్ కాలనీ కి చెందిన శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు రెండు రోజుల క్రితం ప్రకటించిన ఐఎన్టిఎస్ఈ ఫైనల్ లెవల్లో 96 మంది విద్యార్థులు విజయం సాధించి సంచలనం సృష్టించారు ఇందులో ఆరవ తరగతికి చెందిన కోనిక శ్రీ గ్రాండ్ ప్రైజ్గా లాప్టాప్ ఏడవ తరగతికి చెందిన రిషిత ఫస్ట్ ప్రైజ్ గా టాబ్లెట్ సాధించారు.వారితోపాటుగా ద్వితీయ బహుమతి ఒకటి, తృతీయ రెండు, నాలుగవ బహుమతులు రెండు ఐదవ బహుమతి ఒకటి సాధించడంతో పాటుగా మిగతా వారు మెడల్స్ సర్టిఫికెట్స్ అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థులను భద్రాద్రి కొత్తగూడెం డిఈఓ వెంకటేశ్వరా చారి బహుమతులతో ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం జయప్రకాష్, హై స్కూల్ కోఆర్డినేటర్ వెంకట్, ప్రిన్సిపల్ రమ్య, డీన్ మధు,సే ఇన్చార్జ్ నాగబాబు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి డెలివరీలను ప్రోత్సహించండి





గర్భిణీల పేర్ల నమోదు,ఆరోగ్య సమస్యలపై అవగాహన

డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ జయలక్ష్మి

జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం జరిగిన ఆషా డే కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ ఎస్ జయలక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీల పేర్లను రిజిస్టర్ లో నమోదు చేయాలని ఏఎన్ఎం,ఆశా లకు సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలని, వ్యాధులకు గురవకుండా తగు సూచనలు చేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రభుత్వ వైద్యశాలలో సాధారణ ప్రసవాలు జరిగేలా గర్భిణీలను ప్రోత్సహించాలన్నారు. వేసవిలో బాలింతలు,చంటి పిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మధు వరన్, సిహెచ్ఓ సోమ్లా నాయక్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ వెంకటేశ్వర్లు తేజస్వి, సిహెచ్ఓ రామకృష్ణ,హెచ్ వీ లు రాధిక, ప్రియదర్శిని, ఏఎన్ఎంలు, ఆశలు పాల్గొన్నారు.

## ఆదర్శ కమ్యూనిస్టు, ప్రజా నాయకుడు మహ్మద్ రజబ్ అలి

చంద్ర రాజేశ్వరరావు భవన్ లో ఘనంగా రజబ్ అలి 29 వర్ధంతి



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)– ఆదర్శ కమ్యూనిస్టు, ప్రజానాయకుడు మహ్మద్ రజబ్ అలి అని ఆయన సిద్ధాంతాలను సాధించడమే ఆయనకు నిజమైన నివాళిఅని సిపిఐ జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్ అన్నారు.గురువారం సిపిఐ కార్యాలయం చంద్ర రాజేశ్వరరావు భవన్ లో మహ్మద్ రజబ్ అలి 29వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.తొలుత రజబ్ అలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలోన వారు మాట్లాడుతూ రజబ్ అలీ తన కుటుంబం కంటే పోరాటానికే ఎక్కువ ప్రాధాన్యమిచ్చారని తెలిపారు. సుజాత నగర్ ఎమ్మెల్యేగా సుధీర్ఘకాలం పనిచేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతోపాటు అన్ని వర్గాల ప్రజలకు, ముఖ్యంగా హరిజన, గిరిజనులకు అందుబాటులో ఉంటూ వారిలో ఒక వ్యక్తిగా మెలిగిన వ్యక్తి రజబలి అని కొనియాడారు. ఆదర్శవంతమైన రాజకీయాలను కొనసాగించిన ఆయనలాంటి వారికి నేటితరం స్ఫూర్తిగా తీసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు వీసంశెట్టి పద్మజ, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగరపు శ్రీనివాసరావు, చెన్నయ్య, నిమ్మల రాంబాబు, నరహరి నాగేశ్వరరావు, కమటం ఈశ్వరమ్మ, బీవీ సత్యనారాయణ, జకరయ్య, ఆదినారాయణ, క్రాంతి, కరీం, ఖలీల్, లాల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బీజేపీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి

సీపీఐ ఆధ్వర్యంలో ఖాళీ సిలిండర్లతో నిరసన






పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)– కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ బండపై రూ.50ని వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వీసంశెట్టి పద్మజ డిమాండ్ చేశారు. గురువారం సిపిఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక కే ఎస్ పి రోడ్డు లో ఖాళీ సిలిండర్లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వంట గ్యాస్ ధర పెంచడం మూలంగా పేద మధ్యతరగతి ప్రజలపై తీరని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక నిత్యవసర వస్తువులు ధరలు పెరిగి తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై గ్యాస్ బండ భారం మోపటం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. అంతర్జాతీయ వ్యాప్తంగా ఆయిల్ ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ దానికి అనుగుణంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాల్సిన మోడీ ప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభాల కోసం ప్రజలపై భారాలు మోపుతున్నారని మండిపడ్డారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించేంతవరకు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, శనగరపు శ్రీనివాసరావు, చెన్నయ్య, నిమ్మల రాంబాబు, నరహరి నాగేశ్వరరావు, కమటం ఈశ్వరమ్మ, బీవీ సత్యనారాయణ, జకరయ్య, ఆదినారాయణ, క్రాంతి, కరీం, ఖలీల్, లాల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి గామ్ చలో బస్తి చలో అభియాన్ కార్యక్రమం





ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) బిజెపి కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, మండల వ్యాప్తంగా రోజు వారీగా గ్రామాలను సందర్శిస్తూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకుపోయే ఉద్దేశంతో అలాగే గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలు తెలుసుకునేందుకు, వక్ఫ్ సవరణ బిల్లు వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు తెలియజేసేందుకు గావ్ చలో బస్తీ చేలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ శ్రీనివాసాచారి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని అంగన్వాడి, ప్రభుత్వ వైద్యశాల, దేవాలయాలు పలు ప్రదేశాలను పరిశీలించి, స్థానిక ప్రజలను అక్కడి స్థితిగతులను అడిగి తెలుసు కోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు ఉభయ సభల్లో వక్ఫ్ బిల్లు సవరణ కు ఆమోదం లభించిందని వక్ఫ్ బిల్లు సవరణ ద్వారా ముస్లింలకు ఇటువంటి నష్టం లేదని, దాని ద్వారా జరిగే మేలు అలాగే భవిష్యత్తులో జరగబోయే ప్రయోజనాల గురించి తెలియజేసేందుకే ఈ కార్యక్రమం అన్నారు. మండలంలో ప్రతి గ్రామాన్ని బిజెపి కార్యకర్తలు సందర్శించి ఈ బిల్లు సవరణ ద్వారా జరిగే ఉపయోగాలు అలాగే ప్రభుత్వ పథకాలు గడపగడపకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి గిరిజన మోర్చా అధ్యక్షులు పూణెం వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కొమరం లక్ష్మయ్య, పూనెం రాంబాబు, యూత్ అధ్యక్షులు గొగ్గెల రాంబాబు, బొమ్మల జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

# లంబాడి ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

### సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడించిన సేవాలాల్ బంజారా సంఘం



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** లంబాడి ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు డిమాండ్ చేస్తూ గురువారం సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడించారు. వారిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం వారు మాట్లాడుతూ లంబాడా ఎమ్మెల్యేలకు మంత్రి స్థానంలో కల్పించకపోతే రేవంత్ రెడ్డి ప్రభుత్వం లంబాడీల సత్తా ఏందో చూపించాల్సి వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీని లంబాడి సామాజిక వర్గం బహిష్కరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం జాతీయ అధ్యక్షుడు కొర్ర మోతిలాల్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు కోర చందు నాయక్, ప్రభాకర్ రాష్ట్ర నాయకులు రమావత్ అభిషేక్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు నునావత్ రాంబాబు నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ శీను నాయక్, జిల్లా కార్యదర్శి ధరావత్ నాగరాజు నాయక్, సేవాలాల్ బంజారా సంఘం మహిళ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సక్రిబాయి , రాష్ట్ర నాయకురాలు శాంతి భాయ్, జాతీయ ఉపాధ్యక్షుడు గణేష్ నాయక్ , సేవాలాల్ బంజారా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో డిపిఓ చంద్రమౌళి ఆకస్మిక తనిఖీ



### నర్సరీలు, ఉపాధి హామీ పనులు, వాటర్ ట్యాంక్‌ల పరిశీలన



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. జూలూరుపాడు మండలంలోని పాపకొల్లు, గుండ్లరేవు, బేతలపాడు గ్రామపంచాయతీల్లో డిపిఓ పర్యటించారు. జాతీయ ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలకు పలు సూచనలు చేసారు. అనంతరం నర్సరీలు,డంపింగ్ షెడ్ లను సందర్శించారు. గుండ్లరేవు పంచాయతీలోని మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ను, గ్రామంలో నిర్మాణంలో ఉన్న నూతన గ్రామపంచాయతీ భవనాన్ని సందర్శించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శులతో శానిటేషన్, వేసవి కాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై కార్యదర్శులకు పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ తులసిరామ్, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పేదలను కొట్టి కార్పొరేట్లకు దోచి పెడుతున్న కేంద్ర ప్రభుత్వం

### గ్యాస్ ధరలు పెంచి ప్రజలపై భారాలు మోపిన కేంద్ర ప్రభుత్వం

### ప్రజాగ్రహానికి గురికాక తప్పదు

### సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు



**కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** కేంద్ర ప్రభుత్వం పేదలను కొట్టి కార్పొరేట్లకు దోచి పెడుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ఆరోపించారు. గ్యాస్ సిలిండర్ పై రూ 50 లు పెంచి ప్రజలపై మరింత భారాన్ని కేంద్ర ప్రభుత్వం మోపిందని విమర్శించారు. గురువారం కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని నిరసిస్తూ స్థానిక మంచి కంటి భవన్ నుండి అమరవీరుల స్థూపం వరకు ప్రదర్శన నిర్వహించి అనంతరం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు సామాన్యులపై మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా ఉందని విమర్శించారు. ఒకవైపున ఉపాధి అవకాశాలు దెబ్బతిని కొనుగోలు శక్తి పడిపోయి ప్రజలు దీనావస్థలో ఉంటే ప్రజలకు భరోసా ఇవ్వాల్సిన ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపడం సిగ్గుచేటని విమర్శించారు. కాకుల్ని కొట్టి గద్దలకు పెట్టినట్లుగా పేదల పొట్ట కొట్టి కార్పొరేట్‌లో బొజ్జ నింపుతున్నారని అందుకే గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెంచుతున్నారని ఆయన ఆరోపించారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గితే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గాలని కానీ దానికి భిన్నంగా ధరలు పెంచుతున్నారని ఆరోపించారు. గ్యాస్ ధరలు పెంచడమే కాకుండా ప్రజలకు ఇస్తున్న సబ్సిడీని కూడా తగ్గించారని ఆయన ఆరోపించారు. కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలుస్తూ రాష్ట్రంలోని వినియోగదారులపై సంవత్సరానికి 400 కోట్ల భారం మోపుతున్నదని విమర్శించారు. ఇప్పటికే మోడీ ప్రభుత్వం హయాంలో నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అదనంగా గ్యాస్ ధరలు కూడా పెంచి ప్రజలపై భారాలు మోపిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్యాస్ ధరలు పెంచడం వలన సబ్సిడీ ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా భారమేనని అందుకని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షాలను కలుపుకొని గ్యాస్ ధరలు పెంపుదలకు నిరసనగా కేంద్రంపై పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు, అన్నవరపు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, వాంకుడోత్ కోబాల్, నాయకులు నందిపాటి రమేష్, వీరభద్రం, కుమార్, ఎన్ఎస్ రాజు, రామ్ చరణ్, ముతేష్, సలీం, రసూల్ బి, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి

### ముదిగొండ రాంబాబు డిమాండ్





**ములకలపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** గత రెండు నెలలుగా ఎర్రటి ఎండలో పనిచేసి సమయానికి వేతనం రాక ఇబ్బందులు పడుతున్న ఉపాధి కూలీలకు వెంటనే వేతనాలు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ముదిగొండ రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారంమండల పరిధిలోని ఒడ్డురామవరం, పూసుగూడెం గ్రామాలలో ఉపాధి పనిప్రదేశాలలో పర్యటించి మాట్లాడారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం కుట్రచేస్తున్నదని అందుకోసమే కూలీలకు సమయానికి వేతనాలు చెల్లించడంలేదని, పనిప్రదేశాలలో మౌలిక వసతులు కల్పించడంలేదన్నారు. ఎన్నో పోరాటాల ఫలితంగా వచ్చిన ఈ చట్టాన్ని రక్షించు కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావుజా, వెంకటేశ్వర్లు, అమల, జగ్గు, భోజ్య, విజయ, వీరభద్రం, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలలో చలివేంద్రం ఏర్పాటు



**ఆళ్ళపల్లి, సూర్య(మేజర్ న్యూస్) –** వేసవిని దృష్టిలో ఉంచుకొని, వైద్యశాలకు విచ్చేస్తున్న రోగులతో పాటుగా, మండల ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా గురువారం చలివేంద్రాన్నీ ఏర్పాటు చేయడం జరిగిందని, స్థానిక ప్రభుత్వ వైద్యాధికారి సంఘమిత్ర, వైద్యులు రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుధూర ప్రాంతాల నుండి ఆరోగ్యకేంద్రానికి వస్తున్న రోగుల దాహార్తిని తీర్చేందుకు, చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల ప్రజలు, వైద్యశాలకు చికిత్స కోసం వస్తారని ముఖ్యంగా గర్భిణీలు ఎక్కువగా వస్తుంటారని. వచ్చేవారికి త్రాగునీటి సమస్య ఉండకూడదు అనే ఉద్దేశంతో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ తాగునీరు సౌకర్యాన్ని రోగులు, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో,హాస్పటల్ సిబ్బంది రమాదేవి, సులోచన, పార్వతి, రేవతి,రోజా, సునీత, సంజీత,నరేష్, శ్రీధర్, నాగేశ్వరరావు,యాకోబి, మాలు, సుగుణవతి, సావిత్రి,రమణ, కావేరి, కృష్ణ కుమారి, చంద్రకళ, సుగుణ, విజయలక్ష్మీ, దేవకుమారి, సుక్కమ్మ, సునీత, సావిత్రి, శిరోమణి, రమణ, సీత, సుశీల, ఈశ్వరి, లక్ష్మీకాంత, బుచ్చమ్మ, సుందరమ్మ, వెంకటమ్మ, మౌనిక, అనసూర్య, సమ్మక్క, భారతీ, తిరుపతమ్మ, పద్మ, సత్యవతి, రాంబాయ్, రమాదేవి, బాయమ్మ, రాజకుమారి, రేవతి, సమత, చంద్రకళ, అనసూర్య, బాలమ్మ, సావిత్రి, రాంబాయ్, అనసూర్య, బుచ్చమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలు పట్ల అవగాహన కార్యక్రమం



**కరకగూడెం సూర్య (మేజర్ న్యూస్)–** పోలీసువారి ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, డ్రగ్స్, కొత్త చట్టాలపై మోత శివారులో ఎస్ఐ రాజేందర్ ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ సంపత్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ సంపత్ మాట్లాడుతూ తెలియని నెంబర్ల నుంచి ఎవరైనా ఫోన్ చేసి ఓటిపిలు అడిగితే చెప్పొద్దని, మొబైల్ ఫోన్ కి వచ్చే వెబ్సైట్ లింకులు ఓపెన్ చేయకూడదన్నారు. దానివల్ల నగదు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వీడియోలు చూసి ఉచితంగా డబ్బు వస్తుందని ఆశపడి మోసగాళ్ల ఉచ్చులో పడకూడదన్నారు. ఎవరైనా పొరపాటున సైబర్ నేరాల బారిన పడి డబ్బు కోల్పోతే వెంటనే సైబర్ క్రైమ్స్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి కంప్లైంట్ చేయాలన్నారు. లేదా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సైబర్ మోసాల గురించి మీ స్నేహితులకు, బంధువులకు తెలపాలన్నారు. యువత తెలియకుండా గంజాయి వంటి మత్తు పదార్థాలు జోలికి వెళ్ళొద్దన్నారు. ఎవరైనా గంజాయి విక్రయిస్తే పోలీసువారికి సమాచారం అందించాలన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడితే జీవితాలు నాశనం అయిపోతాయన్నారు. ఎవరైనా గంజాయి తీసుకున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బిఆర్ఎస్‌లో చేరిన వివిధ యూనియన్ నాయకులు



**కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్)–** ఈనెల 27వ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో వరంగల్‌లో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ నిర్వహించనున్నారు. ఈ మేరకు ప్రజాభవన్ లో ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేసారు. సమావేశం అనంతరం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ ఆధ్వర్యంలో లోకి పి.వి.కే 5ఇంక్లైన్ లో పనిచేస్తున్న సిఐటియు, సిపిఎం నాయకులు అరుణ్ కుమార్ బానోతు వారితోపాటు వివిధ యూనియన్ లో పనిచేసే 5గురు బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ అధ్యక్షులు రేగ కాంత రావు, మాజీ ఎమ్మెల్యే వనమా వేంకటేశ్వర్లు వారికీ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ తాజా మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ ,దిండిగల్ రాజేందర్,టిబిజికేఎస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య ,కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాసరావు,కేంద్ర సంయుక్త కార్యదర్శి వాసికర్ల కిరణ్ కుమార్,కేంద్ర కమిటీ సభ్యుడు కాగితపు విజయ్ కుమార్,సి డబ్ల్యు ఎస్ పిట్ కార్యదర్శి సూరజ్ ,జెవిఆర్ ఓసీ పిట్ కార్యదర్శి తిరుపతి, వెంకటేశ్వర్లు, షరీఫ్ కాజా బాక్ష షమ్మీ, సుందర్ పాసి, సీనియర్ నాయకుడు బోరింగ్ శంకర్ ,ఈ.విరావు, యూనియన్ పెద్దలు సభలో పాల్గొన్నారు.

## ముందస్తుగా విద్యార్థుల యూనిఫాం క్లాత్ అందజేత



**కరకగూడెం, సూర్య (మేజర్‌న్యూస్ )-** మండలంలోని అన్ని పాఠశాలలకు 2025-26 విద్యా సంవత్సరం కు ముందస్తు గా ఒక జత విద్యార్థుల యూనిఫాం క్లాత్ ను ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారి జి మంజుల అధ్యక్షతన ఎంపీఓ, మండల సమాఖ్య ఏపిఎం,సిసి'ఎస్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులకు, టైలర్స్ కు అందించడం జరిగింది.

## జిల్లా జడ్జిని కలిసిన ఇల్లందు బార్ అసోసియేషన్ సభ్యులు



**ఇల్లందు సూర్య ( మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్జ్ వసంత్ పాటిల్ ను ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె. ఉమా మహేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, ఉపాధ్యక్షుడు ఎస్కేయం. డి ఖాసిం, సంయుక్త కార్యదర్శి, చినుముల నవీన్ కుమార్, కోశాధికారి మూడు వినోద్ మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులకు,కార్యవర్గ సభ్యులకి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో ఖాళీగా ఉన్న సిబ్బంది కొరతను త్వరలోనే భర్తీ చేస్తామని తెలిపారు.

## జనక్ ప్రసాద్‌ను సన్మానించిన ఎండి షాకీర్



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) -** ఐఎన్టీయూసీ వేజ్ బోట్ సెక్రటరీ ప్రాక్టీస్ జనరల్ జనక్ ప్రసాద్ ను ఏరియా ఐఎన్టీయూసీ సభ్యుడు ఎండి షకీర్ ఘనంగా సన్మానించారు. గురువారం ఇల్లందు ఏరియా జేకే5 ఓసిలో జరిగిన ఫిట్ మీటింగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జన ప్రసాద్ ను షకీర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఐఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి,త్యాగరాజన్,జనరల్ సెక్రెటరీ ఆల్బర్ట్,సెంట్రల్ కమిటీ మెంబర్ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలా ఉత్తమ ప్రతిభ కనబరచిన భూక్యా వర్షిత

### పలువురి ప్రశంసలందుకున్న పాపకొల్లు విద్యార్థిని



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) -** మండలంలోని పాపకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న భూక్య వర్షిత జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ద్వితీయ బహుమతి పొందింది. మాచిరాజు బాల సాహిత్య పీఠం వారు ప్రతిష్టాత్మకంగా జాతీయ స్థాయిలో నిర్వహించిన బాలల కథల పోటీల్లో పాల్గొన్న భూక్యా వర్షిత ప్రతిభ కనబరిచి ద్వితీయ బహుమతి సాధించింది. జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ పోటీకి వచ్చిన 541 కథల్లో భూక్యా వర్షిత రాసిన "జంక్ ఫుడ్ తింటే..." కథ ద్వితీయ స్థానంలో నిలిచి జాతీయ స్థాయిలో భద్రాద్రి కొత్త గూడెం జిల్లా పేరు మారు మ్రోగేలా చేసింది. జాతీయస్థాయిలో పాపకొల్లు గ్రామ ఖ్యాతిని నిలబెట్టిన వర్షితను,ఆమె తల్లితండ్రులు హత్తిరామ్, విజయ లను పలువురు ప్రశంసించి అభినందించారు.వర్షిత ఈ బహుమతి సాధించడానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మీరా సాహెబ్ ను, ఉపాధ్యాయ బృందాన్ని, ప్రోత్సహించిన తెలుగు ఉపాధ్యాయిని వురిమళ్ల సునంద ను గ్రామస్తులు ప్రశంసించారు.

## కొత్తగూడెం కార్పొరేట్ ఉమెన్స్ కమిటీ ఎన్నిక



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)-** కొత్తగూడెం కార్పొరేట్ ఉమెన్స్ కమిటీ ని ఏర్పాటు చేసినట్లు యూనియన్ కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి.రమణ మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉమెన్స్ కమిటీ లో ప్రెసిడెంట్ గా ఎన్.ఉషా, సెక్రెటరీ గా జి.పూజిత జాయింట్ సెక్రెటరీలు గా ఏం.రజిత, ఏం. సుష్మా సిరి ఆర్గనైజింగ్ కార్యదర్శులు గా వి.ధనలక్ష్మి, టి.దీప్తి, ఏం. యమున శ్రావణి, ఎల్. సుష్మిత, టి. భార్గవి, ఇ.సి.ఎస్. గాయత్రి, శ్రీపతి అనుశలను, ఆఫీసు బేరర్లను ఎన్నుకున్నారు. అనంతరం వీరిని యూనియన్ ప్రధాన కార్యదర్శి, కె. రాజ్ కుమార్, సెంట్రల్ కార్యదర్శి వంగ వెంకట్ సమక్షంలో జి.ఏం. (పర్సనల్) కి పరిచయం చేశారని ఎస్.వి. రమణ మూర్తి తెలిపారు.

# కుల మత బేధ భావం మేరగని సింగరేణి బిడ్డలు





### ఏరియా వర్క్ షాప్ లో ఘనంగా ఈద్ మిలాఫ్

### పండగల ఆనందం కలిసి పంచుకోవాలి

### జి.యమ్ పర్సనల్ శివకేశవ రావు

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) -** కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరి పండుగల ఆనందాన్ని అందరూ కలిసి పంచుకోవాలని సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా జి.యమ్ పర్సనల్ శివకేశవరావు అన్నారు. గురువారం ఏరియా వర్క్ షాప్‌లో నిర్వహించిన రంజాన్ ఈద్ మిలాఫ్ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఒకే కుటుంబం ఒకే లక్ష్యం అనే నినాదంతో ముందుకు సాగుతున్న సింగరేణిలో కులమతాలకు అతీతంగా ప్రతి పండుగ అందరు కలిసి చేసుకునే సంస్కృతి ఉందని నేటి పరిస్థితుల్లో ఇది చాలా అవసరం అని అన్నారు.సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే. మానవులంతా ఆయన దాసులు. మంచి మానవత్వపు విలువలు పెంచే శిక్షణ రంజాన్ ఉపవాసాలు ఇస్తాయని ఐన్టీయుసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్, హెచ్ఓడి శంకర్, అనీల్, ఉపేందర్ అన్నారు.హెచ్.ఆర్. డి యోహాను మాట్లాడుతూ బిన్న మతాలు విభిన్న సంస్కృతులు విశ్వాసులు ఉన్న మనమంతా భారతీయులం అని కలిసి మెలిసి జీవించడంలోనే మన ఆనందం దాగి ఉందన్నారు. జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు షేఖ్ అబ్దుల్ బాసిత్ , ఇస్లామీయ వక్తా సలాం మాట్లాడుతూ రంజాన్ మాసం లో మానవాళి మార్గదర్శి మానవ జీవిత మర్మం తెలిపే ఖురాన్ అవతరించింది అని ఇందులో మనిషి మంచి వాడిగా మానవతా విలువలు కలిగిన మనిషిగా ఎలా జీవించాలో తెలిపే దైవ ఆదేశాలు ఉన్నాయని ఇది కేవలం ముస్లింల కోసమే కాదు యావత్ మానవాళి కోసం అని అన్నారు. జీవితం శాశ్వతం కాదని, స్వార్థం స్వలాభం వీడి సమాజ హితం కోసం జీవించి నప్పుడే మానవ జీవితం ధన్యం అవుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మురళి,ఇంజనీర్లు శంకర్, అనిల్, పిట్ సెక్రటరీ అబ్దుల్ సత్తార్, సూర్యప్రభ. యాకూబ్, రాం చందర్, కరీం, తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్, పెట్రోల్ డీజిల్ ధరలపై బగ్గుమన్న సిఐటీయు




**ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** పెంచిన గ్యాస్ చమురు ధరలపై సిఐటియు ప్రజాతంత్ర సంఘాలు బిజెపి కేంద్ర ప్రభుత్వంపై భగ్గుమన్నారు.కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని కోరుతూ సీఐటియు ఆధ్వర్యంలో స్థానిక కూరగాయల మార్కెట్ వద్ద గురువారం వినూత్నంగా గ్యాస్ బండలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియుమండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్నదన్నారు.ప్రపంచ దేశాల లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గితే మన దగ్గర గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడం ఏమిటని ప్రశ్నించారు. బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఆకులంగా ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.ఒకవైపు ప్రభుత్వం నిత్యవసర వస్తువుల పై విపరీతంగా ధరలు పెంచుతున్న విధానంపై పాలకులు పట్టించుకోవడం లేదని , మరో వైపు ప్రత్యక్ష పరోక్ష పన్నులులు అసాధారణంగా పెంచుకుంటూ పోతున్నాయని ఈ విధానాలకు వ్యతిరేకంగంగా ప్రజలు పోరాడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో కామ నాగరాజు, సత్యనారాయణ కోరి, పవన్ పాసి,వెంకన్న,కోటేశ్వరరావు, గోల్కొండ బాలకృష్ణ,కాంత, ప్రసాద్ రాజు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## జనక్ ప్రసాద్‌కు వినతి పత్రం అందజేసిన యాకుబ్ షావలి



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు సింగరేణి జెకె 5 ఓసి గేట్ మీటింగ్ కు గురువారం వచ్చిన, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనా సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ కు ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (టియుసిఐ) రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ జనక్ ప్రసాద్‌కు యాకూబ్ షావలి సమస్యలను వివరిస్తూ గత నాలుగు దశాబ్దాలుగా సింగరేణిలో కనీస వేతనాలు చట్టబద్ధహక్కులు అమలుకు నోచుకోని సింగరేణి వేబ్రిడ్జ్ లారీ లోడింగ్ అన్లోడింగ్ కార్మికులను కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించి వారికి ఇస్తున్న సౌకర్యాలు సదుపాయాలు అమలు చేయించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, సింగరేణి చైర్మన్ బలరాం నాయక్ తో మాట్లాడి సింగరేణి వ్యాప్తంగా ఉన్న 4 వేబ్రిడ్జిల వద్ద 1755 కార్మికులకు న్యాయం చేసే విధంగా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు. 1990లో అప్పటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి సింగరేణిలో పనిచేస్తున్న సఫాయి ఎడ్లబండ్ల కార్మికులను,గుడ్డు, రొట్టె తయారు చేసి పీస్ రేట్ అమ్ముకున్న కార్మికులను టింబర్ యార్డు డిఎల్ఆర్ కార్మికులకు జీవో నెంబర్ 29 దీని ద్వారా ఆనాడు పర్మనెంట్ చేశారని గుర్తు చేశారు.ఇప్పుడు కోల్ బెల్ట్ లో ఉన్న మణుగూరు, కొత్తగూడెం ఇల్లందు, భూపాలపల్లి రామగుండం, మంచిర్యాల్, చెన్నూరు లలో అధికార పార్టీ ఎమ్మెల్యేలే ఉన్నారని వారితో ఒక మీటింగ్ ని ఏర్పాటు చేయాలని వారి సమక్షంలో ఈ సమస్యను పరిష్కరించే విధంగా చూడాలని ఆయన కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** టేకులపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 74 మంది లబ్దిదారులకు గురువారం ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య చెక్కులు పంపిణీ చేశారు. రూ. 22.32 లక్షల చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడారు.అనారోగ్యం పాలై ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకున్న, పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఇల్లందు నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు.భూక్యా .దేవా నాయక్, నాయకులు ఈది గణేష్, మోకాళ్ళ పోశాలు, ఇస్లావత్ రెడ్యానాయక్, బానోత్ శంకర్, బానోత్ రవి, గడ్డం మధురెడ్డి, శంకర్, భద్రు, బుర్ర ధర్మయ్య గౌడ్, మంగీలాల్,చందర్ సింగ్, సంజయ్, బోడ సరిత, సునీల్, కాలే ప్రసాద్, నర్సింగ్ లక్ష్మయ్య, చెన్నయ్య, బొడ్డు అశోక్, నగేష్, ఈశ్వర్, చంటి, నవీన్, సురేందర్, వెంకట్, సుధీప్ తదితరులు పాల్గొన్నారు.

# వేతన ఒప్పందకేసు వాయిదా వేసిన జబల్పూర్ హైకోర్టు

### 2నెలల్లో నివేదికను అందించాలని అధికారులకు న్యాయస్థానం ఆదేశం

### వివరాల అందించిన బిఎంఎస్ నేత లక్ష్మారెడ్డి

### ఏబీకేఎంఎస్ జాతీయ కార్యదర్శి మాధవ నాయక్



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** వేతన ఒప్పందానికి సంబంధించినకేసు ను జబల్పూర హైకోర్టు సుదీర్ఘంగా పరిశీలించింది.కోల్ ఇండియా స్థాయిలోని బొగ్గు పరిశ్రమంలో పనిచేస్తున్న అధికారులు ఉద్యోగులు, కార్మికులకు సంబంధించిన 11వ వేతన ఒప్పందాన్ని సవాలు చేస్తూ కొంతమంది కోల్ఇండియా అధికారులు గతంలో జబల్పూర్ తదితర హైకోర్టుల్లో కేసులు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈనెల 8వ తేదీన జబల్పూర్ హైకోర్టు డివిజన్ బెంజ్ ముందు వాగోపువాదాలు జరిగాయి. ఇందుకు సంబంధించి అధికారులు వేతన సవరణ కు సంబంధిత విషయంలో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు గత మార్చి నెలలో ఒక కమిటీని నియమించిన విషయం పాఠకులకు విధితమే. సదరు కమిటీ రెండు నెలల్లో తమ నివేదికను కోర్టుకు సమర్పించాలని, న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసినట్లు బిఎంఎస్ జాతి నాయకులు కొత్త కాపు లక్ష్మారెడ్డి తెలిపినట్లు ఏబికేఎంఎస్ జాతీయ కార్యదర్శి మాధవ నాయక్ వివరించారు. ఈ కమిటీ రెండు నెలల్లో తమ నివేదికను కోర్టుకు సమర్పించాలని, కోర్టు ఆదేశించినట్లు మాధవ నాయక్ తెలిపారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల అక్రమ నియమాకాలపై విచారణ చేపట్టాలి

### ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలో వివిధ డిపార్ట్మెంట్లలో అవసరానికి మించి ఎక్కువ మంది కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నప్పటికీ కొంతమంది ఉన్నతాధికారులు దళారులతో మీలాకత్ అయి అక్రమంగా కాంట్రాక్ట్ కార్మికులను నియమాకాలు చేపడుతున్నారని, దీనిపై సింగరేణి విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య,ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కిష్టోఫర్లు డిమాండ్ చేశారు.గురువారం సెంట్రల్ వర్క్ షాప్ వద్ద కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ కార్పోరేట్లో ప్రతి డిపార్ట్మెంట్లో కాంట్రాక్ట్ కార్మికులు అవసరానికి మించి రొటేషన్ పద్ధతిలో ఎక్కువమంది ఉన్నప్పటికీ అవసరం లేకపోయినా సింగరేణిలో కొంతమంది ఉన్నత స్థాయి అధికారులు తమ అన్యాయులను, కొంతమంది మధ్యదలారులతో మిలాకత్ ఆయా విచ్చలవిడిగా కాంట్రాక్ట్ కార్మికులను మేము చెప్పిన వారిని తీసుకోవాల్సిందే అంటూ ఒత్తిడి చేస్తూ నియమాకాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే అనేక సంవత్సరాల నుండి పనిచేస్తున్న వారికి నెలసరిపడి పూర్తిస్థాయిలో మస్టర్ లు రావడంలేదని, దాదాపుగా ఎక్కువ మందికి నెల మొత్తం చేసిన 15 నుండి 20 మస్టర్స్ వరకే వస్తున్నాయని తెలిపారు. సింగరేణి యాజమాన్యంకి ఇటీవల చేసిన విజ్ఞప్తి మేరకు పెనాల్టీ విధానంలో కూడా మార్పులు చేసినారని తెలిపారు. పెనాల్టీ సమస్య కూడా లేనప్పుడు కొత్తవారిని అవసరం లేకున్నా ఎందుకు నియమించాలని ప్రశ్నించారు. కొత్తవారిని వద్దని ఎదిరించిన కాంట్రాక్ట్ కార్మికులపై వేధింపులకు పాల్పడుతున్నారని దీనిని సహించేది లేదని నాయకులు హెచ్చరించారు. కాంట్రాక్ట్ కార్మికులను బెదిరిస్తూ అక్రమంగా కొత్తవారిని నియమించడం మానుకోవాలని, లేనియెడల ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు గుర్రం శ్రీనివాస్,సంపత్, సుమన్, రాజేష్, మోహన్, రమేష్, కరీం, రమాదేవి, కనకలక్ష్మీ, నాగరాజు, రాజేందర్, అనీల్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ అమలు చేయాలి

### డైరెక్టర్ పాకు వినతి పత్రం అందజేసిన సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు మేడే లోపూ ఈఎస్ఐ అమలు చేయాలని కోరుతూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం ఎస్సికెఎస్– సిఐటియు ఆధ్వర్యంలో సింగరేణి డైరెక్టర్ పాకి వినతి పత్రం అందజేసారు. ఈఎస్ఐ అమలతో పాటు దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎస్సీ కేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిమధు డిమాండ్ చేశారు. డైరెక్టర్ పా తోటి పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితం ఈఎస్ఐ అమలుకు అంగీకరించినప్పటికీ అందుకు అవసరమైన నిధులు ఈఎస్ఐ కి జమ చేయకపోవడం మూలన కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఈఎస్ఐ అమలకు నిధులు విడుదల చేయడంతో పాటు మే ఒకటో తేదీ నాటికి సింగరేణి వ్యాప్తంగా ఈఎస్ఐ అమల్లోకి తీసుకురావాలని డైరెక్టర్ పాను కోరారు. బెల్ట్ క్లీనింగ్, సెల్ పికింగ్ కార్మికులకు సెమీస్కిల్డ్ వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు టన్నెల్ లోపల,ఎత్తైన ప్రదేశాల్లో పని చేస్తున్న బెల్ట్ క్లీనింగ్ కార్మికులకు జీవో కంటే అదనంగా 20% వేతనం చెల్లించాలని సర్కులర్లో ఉన్నప్పటికీ సింగరేణి యాజమాన్యం దాన్ని అమలు చేయడం లేదని తక్షణమే సర్కులర్ ప్రకారం 20 శాతం అదనపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు పని ప్రదేశాల్లో ప్రమాదం జరిగి గాయపడిన కాంట్రాక్ట్ కార్మికులకు మెరుగైన వైద్య సేవలను అందించడం కోసం రిఫరల్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కాన్వెంట్స్ వాహనాల బిల్లుల నుండి కోత విధించిన 15% డబ్బుల సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎస్సీ కే ఎస్ సి ఐ టి యు కోరింది ఈ డబ్బులను సీఎం పీఎఫ్ ఖాతా కన్నా జమ చేయాలని లేదంటే కార్మికులు తిరిగి ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. 24 నెలలుగా 15% డబ్బులను చట్ట వ్యతిరేకంగా యాజమాన్యం తన దగ్గర ఉంచుకొని సమస్యను పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుందని సిఐటియు ఎస్సీ కేఎస్ విమర్శించింది. ఈ విషయాలపై స్పందించిన డైరెక్టర్ పా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి త్వరితగతిన పరిష్కారం చేసే విధంగా ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు సింగరేణి ప్రధాన కార్యాలయంలో డైరెక్టర్ పాణి కలిసిన వారిలో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కే బ్రహ్మచారి కొత్తగూడెం బ్రాంచ్ ఉపాధ్యక్షులు భూక్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో పాడి గేదెల మృతి..



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )** ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై పాడి గేదెలు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మందలపల్లి గ్రామంలో గురువారం జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి రైతులు తెలిపిన వివరాలు ప్రకారం పామాయిల్ తోటలోకి గేదెలు మేతకు వెళ్ళగా తోటలో ఉన్న విద్యుత్ వైర్లు తెగి గేదెల మీద పడడంతో పాడి గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయని తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రేగన్న జీవితం ప్రజలకే అంకితం

### రేగన్న పుట్టినరోజుని పురస్కరించుకుని పేదలకు అన్నదానం

### బీఆర్ఎస్ జిల్లా నాయకుడు నవతన్



**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్) –** ప్రజలకు అత్యంత ఆప్తుడు గిరి పుత్రుడు బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పుట్టినరోజును పురస్కరించుకొని గురువారం కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు నవతన్, బిఆర్ఎస్ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు కర్నే మురళి మాట్లాడుతూ తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి అత్యంత సన్నిహితుడు, తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా బలోపేతం చేసేందుకు ఎంతో క్రియాశీలకంగా వ్యవహరించిన రేగా కాంతారావు మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో మంత్రి పదవిని అలంకరించాలని ఆకాంక్షించారు. భద్రాద్రి జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలకు అత్యంత ఆప్తుడుగా మనసున్న మహారాజుగా ఉన్న రేగా కాంతారావు నిండు నూరేళ్లు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ప్రజలకు మరింత సేవ చేసే భాగ్యం భగవంతుడు కలిగించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బాచిరెడ్డి అఖిల్, మధు, సీమకుర్తి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఏరియాలోని కార్మికులకు కనీస వసతులను కల్పించాలి

### జీఎం కు వినతి పత్రం అందజేసిన ఎండి రజాక్



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** సత్తుపల్లి ఏరియాలోని పీవీ నరసింహారావు కాలనీలో బుధవారం రాత్రి దొంగలు పడటం జరిగిందని, బంగారము, నగలు డబ్బుతో పాటు మొత్తము రూ 85లక్షల వరకు దొంగలు ఎత్తుకెళ్లి పోవడం జరిగిందని ఎండి రజాక్ కొత్తగూడెం ఏరియా జిఎంకి తెలియజేశారు. ఊర్లో లేని కార్మికుల ఇళ్లను స్పష్టంగా గుర్తించి దొంగతనము చేయడం జరిగిందని, ఇట్టి విషయమై ఐఎన్టీయూసీ యూనియన్ సత్తుపల్లి ద్వారా ఇట్టి దొంగతనాల విషయమై గతంలో అనేక పర్యాయాలు రిప్రజెంటేషన్ ద్వారా తెలియజేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే జిఎం చాంబర్లో జీఎం ని కలిసి కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి ద్వారా పలు డిమాండ్లను నెరవేర్చాలని మెమోరాండంను సమర్పించారు.దీనిలో భాగంగా కాలనీ చుట్టూ సోలార్ ఎలక్ట్రికల్ ఫినిషింగ్ ఏర్పాటు చేయాలి. కాలనీ యందు సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేయాలి. అధునాతనమైన సీసీ కెమెరాలు కాలనీ నందు అమర్చాలి. కాలనీలో ప్రకాశంవంతమైన లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలి. కాలనీలో ప్రతి బ్లాక్ కు అప్రమత్తం చేయుటకు సాంకేతిక పరికరాలను (అలారం) ఏర్పాటు చేయాలి.కాలనీలోని ప్రవేశ ద్వారాలకు సెంట్రల్ లాక్ సిస్టమ్ ను ఏర్పాటు చేయాలని కోరారు. సింగరేణిలోనే సత్తుపల్లి ఏరియా పెద్దన్న పాత్ర పోషిస్తూ ఉత్పత్తిలో ముందు వరుసలో ఉంచుతుంది. అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులకు కావాల్సిన కనీస వసతులను కల్పించాలని కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ ద్వారా మీకు తెలియజేస్తున్నామని, పై తెలిపిన వసతులను త్వరిత గతిన పూర్తిచేయాలని కోరుతున్నామని తెలియజేసారు.ఈ సందర్భంగా జి.ఎం ఈ విషయాలపై సానుకూలంగా స్పందించారు. సత్తుపల్లిలో జరిగిన ఈ సంఘటనపై సత్తుపల్లి ఐఎన్టీయూసీ నాయకులు సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ కు కలిసి వివరాలు తెలియజేశారు. జనక్ ప్రసాద్ ఈ సంఘటనపై స్పందించి ఉద్యోగులు ఎవరు భయాందోళనలకు గురికా వద్దని తెలియజేస్తూ ఉన్నత స్థాయి అధికారులతో మాట్లాడి ఉద్యోగులకు న్యాయం జరిగే విధంగా చూసుకుంటాం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ తో పాటు రామారావు, రావి నాగేశ్వరరావు, ఐ.వి. రెడ్డి, జే.రాజేశ్వరరావు, కాసర్ల సమ్మయ్య, సురేష్, సాగర్, తిరుమల రావు, వెంకటస్వామి, గిరీష్, కోరి సునీల్ కుమార్, సతీష్, శ్రీనివాస్, మోహన్ రావు, నాగరాజు, కృష్ణ ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.